
RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్

తెలుగు దినపత్రిక

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

CITIZEN TIMES TELUGU DAILY



VOLUME: 17 | ISSUE: 226 | EDITOR: KANCHERLA SANDEEP KUMAR | VISAKHAPATNAM 12-3-2026 | Pages: 8 | Rs: 2/-

సంపుటి : 17 | సంచిక :226 | ఎడిటర్ : కంచర్ల సందీప్ కుమార్ | విశాఖపట్నం 12-3-2026 | పేజీలు : 8 | రూ: 2/-

## పాలనలో మార్పు రావాలి..

# పరిశుభ్రతపై దృష్టి పెట్టండి

### కలెక్టర్లకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- స్వచ్ఛాంధ్రపై సీరియస్‌గా ఉండాలని, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని సూచన
- సచివాలయ సిబ్బంది బదిలీలపై కలెక్టర్లకు పూర్తి అధికారాలు
- కౌలు రైతులకు రుణాల మంజూరులో అడ్డంకులు తొలగించాలని ఆదేశం
- పాలనలో డీప్ టెక్ వినియోగం పెంచాలని దిశానిర్దేశం
- మల్టీ మిలియన్ డాలర్ల కంపెనీ వంటి బ్రాండింగ్ ద్వారా ఉత్పత్తులకు అవసరం

**అమరావతి, సిటిజన్ టైమ్స్**

ఆరు జిల్లాల కలెక్టర్లతో సీఎం చంద్రబాబు నిర్వహిస్తున్న కాన్ఫరెన్స్ సమావేశం కొనసాగుతోంది. ఈ సందర్భంగా పలు శాఖల ఉన్నతాధికారులు తమ నివేదికలను ప్రజెంటేషన్ల రూపంలో సమర్పించారు. ఈ సమావేశంలో స్వచ్ఛాంధ్ర, పాలనలో సాంకేతికత వినియోగం, సచివాలయ సిబ్బంది సర్దుబాటు, కౌలు రైతుల సమస్యలపై సీఎం చంద్రబాబు పలు కీలక ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. ఇటీవల తాను కాకినాడ, సామర్లకోటలో పర్యటించినప్పుడు రోడ్ల పక్కన చెత్త కనిపించిందని, కొన్ని ప్రాంతాల్లో

తరువాయి 2లో..






# అడుగుకో గండం..!

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

హర్మూజ్ జలసంధి నౌకలకు మృత్యుమార్గంగా మారనుంది. అమెరికా–ఇజ్రాయెల్ దాడులు పెరిగేకొద్దీ తన సార్వభౌమత్వాన్ని కాపాడుకొనేందుకు ఇరాన్ నుంచి ప్రతిఘటన తీవ్రమవుతోంది. తన అధీనంలో ఉన్న హర్మూజ్ జలసంధిని శత్రునౌకల పాలిట మృత్యుమార్గంగా మార్చేస్తోంది. ఇందుకోసం తాజాగా తన పాత ఆయుధాన్ని రంగంలోకి దించుతోంది. ఈ ప్రాంతంలోకి అమెరికా మిత్ర దేశాల నౌకలు అడుగుపెడితే పేలిపోయేలా ఇరాన్ ఎక్కడికక్కడ ఉచ్చులు పరిచింది. ఈ చర్యలు ట్రంప్ సర్కారుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ప్రపంచాన్ని భయపెడుతున్న ఆ ఆయుధం పేరు 'సీమైన్స్' లేదా 'నేవల్ మైన్స్' (సముద్రపు మందుపాతరలు)..! సముద్రంలో ఒక్కసారి మైన్స్‌ను పరిచాక నౌకలు ఏమార్గంలో ప్రయాణిస్తే హర్మూజ్‌ను దాటగలవో ఒక్క ఇరాన్‌కు మాత్రమే తెలుసు.

**ఏమిటీ నేవల్ మైన్స్..?**

సాధారణంగా శత్రువులు సరిహద్దులు దాటకుండా భూమిలో మందుపాతర్లు అమర్చినట్లే సముద్ర జలాల్లో అమర్చే వాటిని సీమైన్స్ అంటారు. నౌకలు, జలాంతర్గాములను ధ్వంసం చేయడానికి అవి ప్రయాణించే మార్గాల్లో ఏర్పాటుచేస్తారు. దీంతో శత్రువు ఆ మార్గంలోకి రాకుండా ఇవి భయపెడుతుంటాయి. అమెరికా విప్లవం సమయంలో గన్‌పౌడర్ నీటి అడుగున కూడా

తరువాయి 2లో..


## ఇరాన్, అమెరికా యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయానికి ఉపయోగించుకుంటోంది

- ప్రవాస భారతీయుల పరిస్థితి దిగజారేలా
- కాంగ్రెస్ బాధ్యతారాహిత్య ప్రకటనలు చేస్తోందని ఆగ్రహం
- గల్ఫ్‌లోని పరిస్థితుల కారణంగా మన ఆందోళన సహజమేనన్న ప్రధానమంత్రి
- లక్షలాది మంది భారతీయులు అక్కడ పని చేస్తున్నారన్న మోదీ
- గల్ఫ్ దేశాల్లో ఉన్న భారతీయులను ఒంటరిగా వదలం అన్న నరేంద్ర మోదీ

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ మన దేశంలో రాజకీయానికి ఉపయోగించుకుంటోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ పర్యటనలో ఉన్న ఆయన ఎర్నాకులంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, పశ్చిమాసియా దేశాల్లోని ప్రవాస భారతీయుల పరిస్థితి మరింత దిగజారేలా రెచ్చగొట్టే,

తరువాయి 2లో..



## గ్యాస్ కొరత లేదు.. ఆందోళన వద్దు

# కేంద్రం కీలక ప్రకటన

- మధ్యప్రాచ్య సంక్షోభం నేపథ్యంలో భారత్‌కు రెండు ఎల్ఎన్‌జీ నౌకలు
- హార్ముజ్ జలసంధిపై ఆధారపడకుండా పెరిగిన ముడిచమురు దిగుమతులు
- ఎల్పీజీ సిలిండర్ల కొరత లేదు, ఆందోళన వద్దని కేంద్రం భరోసా
- గృహ, రవాణా అవసరాల గ్యాస్ సరఫరాకు అత్యవసర సేవల చట్టం అమలు
- దేశీయంగా 25 శాతం పెరిగిన ఎల్పీజీ ఉత్పత్తి

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

ఇరాన్ యుద్ధం కారణంగా మధ్యప్రాచ్యంలో నెలకొన్న తీవ్ర సంక్షోభం ఇంధన సరఫరా వ్యవస్థపై ప్రభావం చూపుతున్న వేళ, కేంద్ర ప్రభుత్వం పటిష్ఠమైన చర్యలకు ఉపక్రమించింది. దేశీయ అవసరాల కోసం రెండు భారీ ద్రవరూప సహజ వాయువు కార్గోలు భారత్‌కు బయలుదేరినట్లు ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. గ్యాస్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూసేందుకు, ప్రభుత్వం అత్యవసర సేవల చట్టాన్ని ప్రయోగించి కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంపై

తరువాయి 2లో..



# పశ్చిమాసియా ఉద్రిక్తతలు..

### మూతపడుతున్న యూరియా ప్లాంట్లు



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

ఇరాన్ యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇప్పటికే చమురు సరఫరా సమస్యలు ఎదుర్కొంటున్నాయి. మరోవైపు

తరువాయి 2లో..

## ఏపీ ప్రజలు ఆందోళన చెందొద్దు...

# మన వద్ద గ్యాస్ కొరత లేదు

### మంత్రి నాదెండ్ల మనోహర్



**అమరావతి, సిటిజన్ టైమ్స్**

రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. గృహ, వాణిజ్య అవసరాలకు సరిపడా

తరువాయి 2లో..

# శ్రీవారి పరకామణిలో చోరీపై టీటీడీ క్లారిటీ..!

- పరకామణిలో భారీ చోరీ ప్రచారం అవాస్తవమన్న టీటీడీ
- 100 గ్రాముల బంగారం బిస్కెట్‌తో పట్టుబడ్డ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది
- నిందితుడి ఇంట్లో సోదాలు.. మరో 555 గ్రాముల బంగారం స్వాధీనం
- కేసు కోర్టు విచారణలో ఉందని.. వదంతులు నమ్మవద్దని విజ్ఞప్తి
- పరకామణిలో బహుళ అంచెల భద్రతా వ్యవస్థ ఉందని స్పష్టీకరణ

**తిరుమల, సిటిజన్ టైమ్స్**

తిరుమల శ్రీవారి పరకామణిలో కోట్ల రూపాయల విలువైన బంగారం చోరీకి గురైందంటూ ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని, సంబంధిత ప్రచారాన్ని టీటీడీ ఖండించింది. ఈ వార్తలు పూర్తిగా అవాస్తవమని, వాస్తవాలను వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ టీటీడీ ఓ

తరువాయి 2లో..



# ఢిల్లీ చేరుకున్న మంత్రి నారా లోకేశ్..

- వాట్సాప్ ఫోరమ్ సమావేశానికి హాజరు
- మెటా సదస్సు కోసం ఢిల్లీకి లోకేశ్.
- ఘన స్వాగతం పలికిన ఎంపీలు
- డిజిటల్ గవర్నెన్స్, పౌర సేవలపై ప్రసంగించనున్న లోకేశ్



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి

తరువాయి 2లో..

## ఎడిటోరియల్

# వారసులకు వైసీపీ మార్క్ షాక్ ?

వైసీపీలో వారసులు అనేక మంది ఉన్నారు. వారు 2024 ఎన్నికల్లోనే పోటీకి సిద్ధంగా ఉన్నారు. కానీ ఆనాడు వైసీపీ అధినాయకత్వం వారికి అనుమతి ఇవ్వలేదు. ఆ ఎన్నికలు చాలా కీలకమైనవి అని భావిస్తూ తండ్రులనే రంగంలోకి దిగమని కోరింది. అయినా సరే కొన్ని చోట్ల అధినాయకత్వాన్ని మెప్పించి ఒప్పించి కొంతమంది తండ్రులు తమ బిడ్డలకు టికెట్లు తెచ్చుకున్నారు. అయితే అలాంటి చోట్ల కూడా దారుణమైన ఫలితాలు వచ్చాయి. దాంతో వైసీపీ హైకమాండ్ ఆలోచనలు ఒక్కసారిగా మారాయని అంటున్నారు. ఈసారి ఎన్నికలు 2024 కంటే ఎంతో ప్రతిష్టాత్మకమైనవి అని వైసీపీ పెద్దలు భావిస్తున్నారుట. దాంతో వారసులకు నో చాన్స్ అన్న చర్చ అయితే ఫ్యాన్ పార్టీలో జోరుగా సాగుతోంది. గత ఎన్నికల్లో తిరుపతి నుంచి భూమన కరుణాకరరెడ్డి తనయుడు భూమన అభినయ్ రెడ్డి పోటీ చేశారు, అలాగే చంద్రగిరి నుంచి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, మచిలీపట్నం నుంచి పేర్ని కిట్టూ పోటీ చేశారు. వీరంతా ఓటమి పాలు అయ్యారు. దాంతో ఈసారి వీరి ప్లేస్ లో తండ్రులనే రెడీ కావాలని వైసీపీ హైకమాండ్ సూచించింది అని అంటున్నారు. ఈ క్రమంలోనే తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ఇటీవల కాలంలో తిరిగి యాక్టివ్ అయ్యారని అంటున్నారు. ఆయన తరచూ మీడియా సమావేశాలు పెడుతున్నారు. బూమన పార్టీ నేతలతో కూడా ఎక్కువగా సమావేశాలు జరుపుతున్నారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేస్తాను అని ఆయన సంకేతాలు ఇచ్చేశారు అని అంటున్నారు. తన కుమారుడికి రాజకీయంగా ఎంతో భవిష్యత్తు ఉందని వైసీపీకి ఈ ఎన్నికలు ముఖ్యమైనవి కాబట్టి తానే పోటీకి సిద్ధం అని ఆయన అంటున్నారు. ఇక మాజీ మంత్రి పేర్ని నాని అయితే తన కుమారుడినే పోటీకి పెట్టాలని చూస్తున్నారు. చెవిరెడ్డి భాస్కరరెడ్డి అదే ఆలోచనలో ఉన్నారు. ఇక ఏపీలో చూస్తే చాలా మంది వైసీపీ సీనియర్ నాయకులు తమ కుమారులకు లేదా కుమార్తెలను ఈసారి టికెట్ తెచ్చుకుని పోటీ చేయించాలని చూస్తున్నారు అని అంటున్నారు. అయితే కీలక స్థానాలలో తండ్రులే పోటీ పడితే మంచి రిజాల్ట్స్ వస్తాయనన్నది వైసీపీ హైకాండ్ బలమైన భావనగా ఉంది అని అంటున్నారు. ఉత్తరాంధ్రాలో చూస్తే బొత్స సత్యనారాయాణ తన కుమారుడిని చీపురుపల్లి నుంచి దించాలని చూస్తున్నారు. అలాగే మాజీ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి తన కుమార్తెకి టికెట్ కోరాలని చూస్తున్నారు. శ్రీకాకుళంలో ధర్మాన సోదరులు తమ కుమారులనే పోటీకి దించే యోచనలో ఉన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లలఓ చూస్తే మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు కుమార్తెని మళ్లీ పోటీ చేయించాలని చూస్తున్నారు. అయితే జగన్ వీరికి గ్రీన్ సిగ్నల్ ఇస్తారా లేదా అన్నది చర్చగా ఉంది అంతే కాదు చాలా చోట్ల తండ్రులను ఎంపీలుగా బరిలోకి దించాలని కూడా అనుకుంటున్నట్లుగా చెబుతున్నారు. మరి ఆయా చోట్ల ఎవరికి అసెంబ్లీ టికెట్లు దక్కుతాయన్నది కూడా చర్చగా ఉంది. ఏది ఏమైనా సీనియర్ నేతలను తప్పించాలని టీడీపీ చూస్తుంటే వైసీపీ మాత్రం సీనియర్లను వదలకూడదని పట్టుదలగా ఉంది. వచ్చే ఎన్నికల్లో టీడీపీ సహా కూటమి నేతలు యువ సైన్యంతో వస్తే వైసీపీ మీద ఈ ఏజ్ ఫ్యాక్టర్ ఎంతవరకూ పనిచేస్తుంది అన్నది కూడా మరో చర్చగా ఉంది.

### గ్యాస్ కొరత లేదు.. ఆందోళన వద్దు

# కేంద్రం కీలక ప్రకటన

పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ మీడియాతో మాట్లాడారు. "ప్రస్తుతం ముడిచమురు సరఫరాకు ఎలాంటి ఢోకా లేదు. గతంలో హోర్ముజ్ జలసంధి మార్గం నుంచి 55 శాతం దిగుమతులు జరిగేవి. ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా 75 శాతం దిగుమతులు చేసుకుంటున్నాం. ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు వేర్వేరు దేశాల నుంచి ముడిచమురును సమీకరిస్తున్నాయి" అని ఆమె వివరించారు. మధ్యప్రాచ్య సంక్షోభంతో ప్రజలు ఆందోళన చెంది ఎల్పీజీ సిలిండర్లను ముందుగానే బుక్ చేసుకుంటున్నారని, అయితే ఆ అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. సాధారణంగా 2.5 రోజుల్లోనే సిలిండర్ డెలివరీ అవుతోందని, ఎలాంటి కొరత లేదని భరోసా ఇచ్చారు. ఇరాన్ దాడుల కారణంగా ఖతార్ గ్యాస్ ఉత్పత్తిని నిలిపివేయడంతో సరఫరాపై ఆందోళనలు మొదలయ్యాయి. భారత్‌కు అతిపెద్ద ఎల్ఎన్జీ సరఫరాదారు ఖతార్ కావడం గమనార్హం. ఈ పరిణామాలతో సరఫరాదారులు 'ఫోర్స్ మేజర్' నిబంధనలను అమలు చేయడంతో సుమారు 47.4 ఎఎంఎఎం గ్యాస్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దేశ మొత్తం గ్యాస్ వినియోగం రోజుకు 189 ఎఎంఎఎం కాగా, ఇందులో 97.5 ఎఎంఎఎం దేశీయంగా ఉత్పత్తి అవుతోంది. అయితే, ప్రభుత్వం తీసుకున్న చర్యలతో దేశీయ ఎల్పీజీ ఉత్పత్తి 25 శాతం పెరిగిందని, రిఫైనరీలు 100 శాతానికి పైగా సామర్థ్యంతో పనిచేస్తున్నాయని సుజాత శర్మ తెలిపారు. మరోవైపు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి సైతం మంగళవారం మాట్లాడుతూ, వంట గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని ప్రజలకు హామీ ఇచ్చారు. అత్యవసర సేవల చట్టం కింద, ఇళ్లలో వినియోగించే పైప్డ్ గ్యాస్, రవాణాకు వాడే సీఎన్జీ, ఎల్పీజీ ఉత్పత్తికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. వీటిని "ప్రయారిటీ సెక్టార్-1"గా వర్గీకరించి, ఎట్టిపరిస్థితుల్లోనూ సరఫరా కొనసాగించాలని స్పష్టం చేసింది. ఇంధన భద్రతకు సంబంధించి పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని, అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కేంద్రం పేర్కొంది.

## పాలనలో మార్పు రావాలి..

# పరిశుభ్రతపై దృష్టి పెట్టండి

స్వచ్ఛాంధ్రపై సీరియస్‌నెస్ కొరవడిందని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్లు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల కోసం నగరాలు, పట్టణాలు ఒకదానికొకటి పోటీ పడాలని సూచించారు. పరిశుభ్రత మన సంస్కృతిలో భాగమని, ఆరోగ్యానికి ఇది చాలా కీలకమని గుర్తుచేశారు. గ్రామ, వార్డు సచివాలయాల్లోని సిబ్బంది సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవడం లేదని, ముఖ్యంగా మహిళా పోలీసుల సేవలు వృథా అవుతున్నాయని సీఎం పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, అవసరాన్ని బట్టి సిబ్బందిని ఆర్ అండ్ బి, హెల్త్, మున్సిపల్ వంటి ఇతర శాఖలకు సర్దుబాటు చేసే పూర్తి అధికారాలను కలెక్టర్లకు అప్పగిస్తున్నట్టు ప్రకటించారు. సిబ్బంది బదిలీలు సిఫార్సుల ఆధారంగా కాకుండా, రేషనలైజేషన్ ప్రకారమే పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు. కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయడంలో ఎలాంటి నిబంధనలు అడ్డంకిగా ఉన్నా వాటిని వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయంతో పాటు ఉద్యాన, పశుసంవర్ధక రంగాల వైపు రైతులను ప్రోత్సహించాలన్నారు. యూరియా వాడకాన్ని తగ్గించేందుకు నానో యూరియాను ఉచితంగా అందించే అవకాశాన్ని పరిశీలించాలని, దీనిపై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని సూచించారు. ఈ నెల 16, 17, 18, 23, 24, 25 తేదీల్లో 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు. పాలనలో ఏఐ, బ్లాక్ చైన్, ఐఓటీ వంటి డీప్ టెక్నాలజీ వినియోగాన్ని పెంచడం ద్వారా వేగంగా, తక్కువ వ్యయంతో ఫలితాలు సాధించవచ్చని సీఎం తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగానికి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని తప్పనిసరి అర్హతగా చేర్చాలని సాధారణ పరిపాలన శాఖను ఆదేశించారు. ప్రతి జిల్లాలో హెచ్ఆర్ ఇనిస్టిట్యూట్, ఆర్టీజీఎస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకుని పనితీరును మెరుగుపరుచుకోవాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

**అమూల్ పాడి రైతుల భాగస్వామ్యంతో నడుస్తోందన్న ముఖ్యమంత్రి**

మన దేశంలో మల్టీ మిలియన్ డాలర్ల కంపెనీ ఉత్పత్తులకు ఎలాంటి బ్రాండింగ్ లభిస్తుందో డ్వాక్రా ఉత్పత్తులకు అదే స్థాయిలో బ్రాండింగ్ తెచ్చేలా కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. 6వ జిల్లాల కలెక్టర్ల సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్వాక్రా, మెప్మాలోని స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను స్వయం పేరిట బ్రాండింగ్ చేశామని అన్నారు. దీని కోసం లోగోను సిద్ధంచేశామని అన్నారు. అమూల్ తరహాలోనే సహకార విధానంలో ఉత్పత్తులకు మార్కెటింగ్ జరగాలని అన్నారు. అమూల్ పాడి రైతుల భాగస్వామ్యంతో నడుస్తోందని గుర్తు చేశారు. బిలియన్ డాలర్ల కంపెనీకి ఉన్నంత క్రెడిబులిటీ డ్వాక్రా మహిళలకు ఉందని అన్నారు. డ్వాక్రా మహిళలు తీసుకునే రుణాలను తప్పకుండా తిరిగి చెల్లిస్తారని ఆయన అన్నారు. డ్వాక్రా మహిళలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు వస్తాయని తెలిపారు. ఇంతటి క్రెడిబులిటీ ఉన్న డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు బ్రాండ్ ఎస్టాబ్లిష్ చేయగలిగితే అద్భుతంగా ఉంటుందని అన్నారు. బ్రాండ్ లేకపోతే ఉత్పత్తి విలువ సగానికి తగ్గిపోతుందని అన్నారు. గ్లోబల్ మార్కెట్టుకు చేరేలా డ్వాక్రా ఉత్పత్తుల ప్రమాణాలు పెరగాలని అన్నారు. ఈ ఉత్పత్తులకు ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ కూడా ఉండేలా చూడాలని అన్నారు. 28 జిల్లాలు, 28 బ్రాండ్లను రూపొందించి పోటీని పెంచాలని సూచించారు. స్వయం బ్రాండ్ ఎస్టాబ్లిష్ కావాలంటే నాణ్యతా ప్రమాణాలే అత్యంత కీలకమని అన్నారు.

# హర్మ్యూజ్‌లో ఇరాన్ వల..

పేలుతుందనే విషయాన్ని యేల్‌కు చెందిన డేవిడ్‌బుష్‌నెల్ గుర్తించినప్పుడే వీటి తయారీకి బీజం పడింది. వీటిల్లో వివిధ రకాల మైన్స్ ఉన్నాయి. సముద్రం అడుగున గొలుసులతో అమర్చేవి, ప్రొపల్షన్ వ్యవస్థలతో పనిచేసేవి ముఖ్యమైనవి. ఇక మైన్స్‌ను నౌకల కింది భాగాలు తాకినా, అయస్కాంత క్షేత్రం సమీపంలోకి వచ్చినా, నౌకల ప్రొపల్షన్ వ్యవస్థ చప్పుడుకు, నౌక నీటిపై సృష్టించే ఒత్తిడికి ఇవి పేలిపోయేలా వీటిని రూపొందిస్తారు. రిమోట్ సాయంతో వీటిని పేల్చవచ్చు. వీటిల్లో మైన్ స్థాయిని బట్టి 50 నుంచి 1,000 కేజీల పేలుడు పదార్థాలు ఉంటాయి. మిగిలిన ఆయుధాలతో పోలిస్తే ఇవి చౌక. ఇరాన్ వద్ద దాదాపు 2,000 నుంచి 6,000 వరకు సీమైన్స్ ఉన్నట్లు అంచనాలు ఉన్నాయి. వీటిని చైనా, రష్యా నుంచి కొనుగోలు చేయడంతోపాటు.. సొంతంగా కూడా ఉత్పత్తి చేస్తోంది. ఇరాన్ నౌకాదళంలోని చిన్న నౌకలు ఒక్కోటి రెండు నుంచి మూడు మైన్స్‌ను సముద్రంలో అమర్చగలవు. ఇలాంటి నౌకలు వందల సంఖ్యలో ఇరాన్ వద్ద ఉన్నాయి. ఇక సబ్‌మెరైన్ల సాయంతో సముద్రంలో అమర్చే మైన్స్ కూడా టెహ్రాన్ వద్ద ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. వీటి సాయంతో సముద్రంలో మైన్స్‌ను పెట్టడం వల్ల హర్మ్యూజ్ జలసంధిని దాటడం రవాణా నౌకలకు అసాధ్యంగా మారిపోతుంది. 1980ల్లో ట్యాంకర్ వార్ వేళ భారీ సంఖ్యలో సీమైన్లను వాడి నౌకలను ధ్వంసం చేశారు. ఈ క్రమంలో ట్రంప్ సర్కారు కూడా కంగారుపడుతోంది. హర్మ్యూజ్‌లో సీమైన్స్‌ను తొలగించాలని ట్రంప్ స్వయంగా ఆదేశాలు జారీ చేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఈ క్రమంలోనే నేడు అమెరికా దళాలు 16 ఇరానియన్ మైన్ లేయర్స్ నౌకలను ధ్వంసం చేశాయి. కాకపోతే ఇంకా పెద్దసంఖ్యలో ఇరాన్ వద్ద ఈ శ్రేణి నౌకలు ఉన్నాయి.

**ట్రంప్ సర్కారు నిర్ణయంతో మరిన్ని తిప్పలు..**

ఓవైపు ఇరాన్ హర్మ్యూజ్‌లో సీమైన్స్‌ను అమరుస్తున్నట్లు వార్తలు వెలువడుతున్న వేళ.. ట్రంప్ సర్కారు గతంలో తీసుకొన్న ఓ నిర్ణయం బెడిసికొట్టినట్లైంది. సీమైన్స్‌ను తొలగించే మైన్‌స్వీపర్స్‌కు తీవ్రమైన కొరత ఏర్పడింది. గతేడాది సెప్టెంబర్‌లో పర్షియన్ గల్ఫ్‌లోని నాలుగు స్పెషలైజ్డ్ మైన్ స్వీపర్లను డీకమిషన్ చేసింది. బహ్రెయిన్‌లోని అమెరికా నౌకాదళ కేంద్రం నుంచి వీటిని ఓ హెవీ లిఫ్ట్‌వెసల్‌లో ఉంచి తుక్కు కింద అమెరికాకు తరలించేసింది. ఈ ప్రాంతానికి తరలించనున్న నాలుగు లిట్టోరల్ కాంబాట్ షిప్‌లకు మైన్స్‌ను తొలగించే బాధ్యతలు అప్పగిస్తామని అప్పట్లో యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. అయితే వీటి పనితీరు ఏమాత్రం బాగోలేదని రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఇక నాలుగు పంపుతానన్న అమెరికా మూడింటినే పంపింది. వీటిని హర్మ్యూజ్ జలసంధిలో మోహరిస్తే అది కేవలం పబ్లిసిటీ స్టంట్‌గానే మిగులుతుందని అమెరికా నేవీ మాజీ కెప్టెన్, విశ్లేషకుడు కార్ల్ షూస్టర్ సీఎన్ఎన్‌కు వెల్లడించారు. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో ఓడలకు హర్మ్యూజ్ జలసంధి మృత్యు మార్గంగా మారే ప్రమాదం పొంచి ఉంది.

# శ్రీవారి పరకామణిలో చోరీపై టీటీడీ క్లారిటీ..!

అధికారిక ప్రకటన విడుదల చేసింది. పరకామణిలో జరిగిన ఒక చిన్న సంఘటనను భూతద్దంలో చూపి భక్తులను ఆందోళనకు గురిచేయడం సరికాదని హితవు పలికింది. టీటీడీ వెల్లడించిన వివరాల ప్రకారం 2025 జనవరి 11న పరకామణిలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న పెంచలయ్య అనే సిబ్బంది, 100 గ్రాముల బంగారు బిస్కెట్‌ను అపహరించేందుకు ప్రయత్నించాడు. అయితే, అక్కడ అప్రమత్తంగా ఉన్న టీటీడీ విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది వెంటనే అతడిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటన మొత్తం సీసీటీవీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డయింది. పక్కా ఆధారాలతో నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు టీటీడీ స్పష్టం చేసింది. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితుడు పెంచలయ్య నివాసంతో పాటు ఇతర ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో 555.5 గ్రాముల బంగారు ఆభరణాలు, 157 గ్రాముల వెండి వస్తువులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. దొంగిలించిన బంగారాన్ని జ్యువెలరీ షాపుల్లో మార్పిడి చేసిన ఇన్‌వాయిస్‌లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో భాగంగా 12 మంది సాక్షులను విచారించి, అన్ని ఆధారాలతో పోలీసులు కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారని టీటీడీ తెలిపింది. ఏప్రిల్ 13న ఈ కేసుకు సంబంధించి కోర్టులో విచారణ జరగనుంది.

**పరకామణిలో బహుళ అంచెల భద్రతా వ్యవస్థ: టీటీడీ ..:** పరకామణిలో బహుళ అంచెల భద్రతా వ్యవస్థ, కఠినమైన నియంత్రణ విధానాలు, నిరంతర సీసీటీవీ పర్యవేక్షణ అమలులో ఉన్నాయని టీటీడీ పునరుద్ఘాటించింది. ఒక ఉద్యోగి చేసిన చోరీ యత్నాన్ని సమర్థవంతంగా అడ్డుకున్నామని, దీనిని భారీ దొంగతనంగా చిత్రీకరిస్తూ అసత్య ప్రచారం చేయడం తగదని పేర్కొంది. భక్తులు, ప్రజలు ఇలాంటి నిరాధారమైన వదంతులను నమ్మవద్దని టీటీడీ విజ్ఞప్తి చేసింది.

## ఇరాన్, అమెరికా యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయానికి ఉపయోగించుకుంటోంది: నరేంద్రమోదీ ఆగ్రహం

బాధ్యతారాహిత్య ప్రకటనలు చేస్తోందని కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. గల్ఫ్‌లోని పరిస్థితుల కారణంగా మనం ఆందోళన చెందడం సహజమేనని, అక్కడ లక్షలాది మంది భారతీయులు పని చేస్తున్నారని గుర్తు చేశారు. కానీ ఇక్కడ అధికారంలో ఉన్నది బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అని అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. మన పౌరులు విదేశాల్లో చిక్కుకున్నప్పుడల్లా వారి క్షేమం కోసం వనరులన్నీ ఉపయోగిస్తుంటామని అన్నారు. మన పౌరులను ఎప్పుడూ ఒంటరిగా వదిలేసేది లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లోని మన వారికి అవసరమైన సహాయం అందేలా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని వెల్లడించారు. అక్కడి మన దేశ రాయబార కార్యాలయాలు మన పౌరులకు 24 గంటలు అందుబాటులో ఉంటున్నాయని తెలిపారు. మన మిత్ర దేశాలు భారతీయులను జాగ్రత్తగా చూసుకుంటున్నట్లు తెలిపారు. ఇలాంటి సంక్షోభ సమయంలో కాంగ్రెస్ పార్టీ మాత్రం రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేలా కాంగ్రెస్ పార్టీ మాట్లాడటం దురదృష్టకరమని అన్నారు. ఈ ప్రచారం కోసం వారు అవసరమైతే రీల్స్ కూడా చేస్తారేమోనని ఎద్దేవా చేశారు. ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించేందుకు, మేకిన్ ఇండియాను బలోపేతం చేయడానికి పెట్రోలియం రంగాన్ని విస్తరించడం ఎంతో కీలకమని అన్నారు. ఈ యుద్ధం స్వావలంబన అవశ్యకతను మరోసారి నొక్కి చెప్పిందని అన్నారు.

మొదటి పేజీ తరువాయి

# పశ్చిమాసియా ఉద్రిక్తతలు..

యుద్ధ ప్రభావం యూరియా తయారీ సంస్థల పైనా పడుతున్నట్లు పలు నివేదికలు వెల్లడించాయి. యూరియా ఉత్పత్తికి అవసరమైన ద్రవరూప సహజ వాయువు ఎల్ఎన్జీని భారత్ కొన్నేళ్లుగా గల్ఫ్ దేశమైన ఖతార్ నుంచి దిగుమతి చేసుకుంటుంది. ప్రస్తుతం ఇరాన్ యుద్ధం వల్ల ఆ దేశం నుంచి ఎల్ఎన్జీ సరఫరా నిలిచిపోయింది. దీంతో భారత్‌లోని కొన్ని యూరియా కంపెనీలు ప్లాంట్లను మూసివేసే పరిస్థితులు నెలకొన్నాయి. ఎరువుల తయారీకి గల్ఫ్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న ఎల్ఎన్జీ ముఖ్యమైన ముడిసరకు. దానిని ఉపయోగించుకొని దేశంలోని యూరియా ఉత్పత్తి సంస్థలు ఎరువులను తయారుచేస్తున్నాయి. అయితే ఎరువుల తయారీకి అవసరమయ్యే దాంట్లో ప్రస్తుతం 70 శాతం గ్యాస్ నిల్వలే భారత్ వద్ద ఉన్నాయి. దీంతో ఇప్పటికే యూరియాను ఉత్పత్తి చేసే భారత్‌కు చెందిన సంస్థ ఇండియన్ ఫార్మర్స్ ఫర్టిలైజర్స్ కొన్ని ప్లాంట్లను మూసివేసింది. మరికొన్ని ప్లాంట్లలో ఉత్పత్తిని తగ్గించింది. వ్యవసాయ ఆధారిత దేశమైన భారత్‌లో వర్షకాలంలో ఎరువులకు భారీ డిమాండ్ ఉంటుంది. ఈ సమయంలో ఎల్ఎన్జీ సరఫరా నిలిచిపోవడం వల్ల ఇతర దేశాల నుంచి యూరియాను పెద్ద మొత్తంలో దిగుమతి చేసుకోవాల్సి వస్తుంది. దీనివల్ల ప్రపంచ మార్కెట్‌లో యూరియా ధరలు పెరగడమే కాకుండా ఎరువులపై భారత ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. యూరియా కొరత వల్ల వ్యవసాయ ఉత్పాదక ఖర్చులూ పెరుగుతాయి. దీంతో ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉంది. ఈ కొరతను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి యూరియా పరిశ్రమ వర్గాలు భారత ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నాయని సంబంధిత అధికారులు వెల్లడించారు.

# ఢిల్లీ చేరుకున్న మంత్రి నారా లోకేశ్..

నారా లోకేశ్ మంగళవారం ఢిల్లీ చేరుకున్నారు. రాజధానికి విచ్చేసిన ఆయనకు టీడీపీ ఎంపీలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన పార్టీ ఎంపీలతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. బుధవారం జరగనున్న కీలక కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రి లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ప్రముఖ సోషల్ మీడియా సంస్థ 'మెటా' ఆధ్వర్యంలో రేపు (మార్చి 11న) జరగనున్న 'వాట్సాప్ సిటిజన్ ఎంగేజ్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ ఫోరమ్' సమావేశంలో మంత్రి లోకేశ్ పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ సదస్సులో డిజిటల్ గవర్నెన్స్, పౌర సేవల్లో టెక్నాలజీ వినియోగం, ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడం వంటి అంశాలపై ఆయన మాట్లాడనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రిగా సాంకేతికతను ప్రభుత్వ సేవలకు అనుసంధానించడంలో ఆయన తన అనుభవాలను, భవిష్యత్ ప్రణాళికలను ఈ వేదికగా పంచుకోనున్నారు.

# ఇరాన్, అమెరికా యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయానికి ఉపయోగించుకుంటోంది

రెచ్చగొట్టే, బాధ్యతారాహిత్య ప్రకటనలు చేస్తోందని కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. గల్ఫ్‌లోని పరిస్థితుల కారణంగా మనం ఆందోళన చెందడం సహజమేనని, అక్కడ లక్షలాది మంది భారతీయులు పని చేస్తున్నారని గుర్తు చేశారు. కానీ ఇక్కడ అధికారంలో ఉన్నది బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అని అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. మన పౌరులు విదేశాల్లో చిక్కుకున్నప్పుడల్లా వారి క్షేమం కోసం వనరులన్నీ ఉపయోగిస్తుంటామని అన్నారు. మన పౌరులను ఎప్పుడూ ఒంటరిగా వదిలేసేది లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లోని మన వారికి అవసరమైన సహాయం అందేలా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని వెల్లడించారు. అక్కడి మన దేశ రాయబార కార్యాలయాలు మన పౌరులకు 24 గంటలు అందుబాటులో ఉంటున్నాయని తెలిపారు. మన మిత్ర దేశాలు భారతీయులను జాగ్రత్తగా చూసుకుంటున్నట్లు తెలిపారు. ఇలాంటి సంక్షోభ సమయంలో కాంగ్రెస్ పార్టీ మాత్రం రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేలా కాంగ్రెస్ పార్టీ మాట్లాడటం దురదృష్టకరమని అన్నారు. ఈ ప్రచారం కోసం వారు అవసరమైతే రీల్స్ కూడా చేస్తారేమోనని ఎద్దేవా చేశారు. ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించేందుకు, మేకిన్ ఇండియాను బలోపేతం చేయడానికి పెట్రోలియం రంగాన్ని విస్తరించడం ఎంతో కీలకమని అన్నారు. ఈ యుద్ధం స్వావలంబన అవశ్యకతను మరోసారి నొక్కి చెప్పిందని అన్నారు.

### ఏపీ ప్రజలు ఆందోళన చెందొద్దు...

# మన వద్ద గ్యాస్ కొరత లేదు

గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని, సరఫరాలో ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందులు లేవని ఆయన భరోసా ఇచ్చారు. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో, రాష్ట్రంలో ఎల్పీజీ నిల్వలు, సరఫరాపై మంత్రి మంగళవారం ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కీలక సమయంలో గ్యాస్‌ను అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా జిల్లా జాయింట్ కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కృత్రిమ కొరత సృష్టించడం, ఇష్టానుసారం ధరలు పెంచడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గృహ అవసరాలకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడటమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని మంత్రి తెలిపారు. అవసరమైతే, వాణిజ్య అవసరాలకు ప్రాధాన్యత క్రమంలో సరఫరా చేస్తామన్నారు. రోజువారీ నిల్వల్లో ఏమాత్రం తేడా వచ్చినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని, సరఫరా వ్యవస్థను పూర్తి అప్రమత్తంగా ఉంచాలని అధికారులకు సూచించారు.

# యువకుడి ఆత్మహత్య



**మహబూబాబాద్ : మార్చి : 11: (సిటిజన్ టైమ్స్)**

కురవిలో పెళ్లికి ప్రియురాలు ఒప్పుకోలేదని మనస్థాపంతో వల్లభనేని శివకుమార్ ( ఇరవై ఒకటి) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటర్ పరీక్షలు పూర్తి అయ్యాక పెళ్లి చేసుకుందామని ఆ యువతి చెప్పినా వినకుండా తన మాట నెగ్గలేదనే ఆవేశంలో ఫ్యానుకు ఉరేసుకొని ప్రాణాలు తీసుకున్నాడు. ఏ డాది క్రితం పరిచయమైంది. పెళ్లి ప్రస్తావన తీసుకురాగా ఆమె నిరాకరించింది. ఈ ఘటనతో తీవ్ర మనస్థాపానికి గురై ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు.

# పది విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేత....



**మండపేట సిటిజన్ టైమ్స్ మార్చ్ 11**

మండపేట మండలం తాపేశ్వరం పోలిశెట్టి సత్తిరాజు భూషణం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వతరగతి పబ్లిక్ పరీక్షలు రాసే 105 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు. గ్రామానికి చెందిన వల్లూరి వీరభద్రరావు సుమారు 15000/ విలువచేసే పరీక్ష అట్టలు , స్కేలు,పెన్సిల్, రబ్బరు,పెన్నులు బహుకరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాకాడ వెంకట రమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, టిడిపి నాయకులు నూని వీర్రాజు వేగుళ్ళ రామకృష్ణ, కో ఆప్టెడ్ మెంబర్ కోరా శివ శ్రీ లు పాల్గొన్నారు.విద్యార్థులు పరీక్షలు బాగా రాసి అత్యున్నత మార్కులతో ఉత్తీర్ణులు కావాలని శివ శ్రీ , హెచ్ ఎం లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి ఎం ఎస్ ఆర్ కే శాస్త్రి, వాడ్రేవు శ్రీనివాస్, డి గనిరాజు, బి నరేష్ బాబు , జయ కుమారి ,ఉషారాణి,విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు వల్లూరి భద్రరావు కు కృతజ్ఞతలు తెలియచేశారు.

## చించినాడ బ్రిడ్జి బేరింగ్ రీప్లేస్మెంట్ పనులకు రాత్రి సమయంలో వాహనాలకు బ్రేక్

**జిల్లా జాయింట్ కలెక్టర్ నిషాంతి**



**అమలాపురం సిటిజన్ టైమ్స్ మార్చి 11**

మల్కిపురం మండలం చించినాడ బ్రిడ్జి బేరింగ్ రీప్లేస్మెంట్ పనులకు గాను 14 రోజులపాటు రాత్రి 12 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు బ్రిడ్జిపై వాహనాలు నిలుపుదల చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ దిగువ ప్రకటించిన తేదీలలో ఈ నిలుపుదల వర్తిస్తుందని తెలిపారు. ఈనెల 12, 15, 18, 21, 24, 27, 30 తేదీల లోనూ ఏప్రిల్ మాసంలో 2, 5, 8, 11, 16, 21, 26 తేదీలలో రాత్రి 12 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు వాహనాలు రాకపోకలు నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. కావున ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి జాతీయ రహదారులు భవనాల శాఖ బ్రిడ్జి బేరింగులు రీప్లేస్మెంట్ పనులకు సహకరించాలని ఆమె ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# అనకాపల్లి జిల్లా కలెక్టర్ కు సీఎం అభినందనలు

### అనకాపల్లిలో జీరో వేస్ట్ రెసిడెన్షియల్ స్కూళ్లు -చెత్త ద్వారా సర్క్యులర్ ఎకానమీ

### రాష్ట్రమంతటా ఈ పద్ధతి అమలు చేయాలని ఆదేశం






**అనకాపల్లి, సిటిజన్ టైమ్స్ మార్చ్ 11**

అనకాపల్లి జిల్లాలో ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలను జీరోవేస్ట్ పాఠశాలలుగా మార్చుతూ ఆ జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్,జిల్లా అధికారులు చేసిన వినూత్న ప్రయత్నం జిల్లా కలెక్టర్ల సదస్సు దృష్టిని ఆకర్షించింది. జిల్లాలో 114 సంస్థల్లో చెత్త, వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించడంలో జిల్లా కలెక్టర్ వినూత్నంగా వ్యవహరించారు.తడి చెత్త, పొడి చెత్తను వేరు చేస్తూ అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రత్యేక ఏర్పాటు చేశారు.ఆ దిశగా ఈ విద్యా సంస్థల్లో ఉన్న చదువుతున్న విద్యార్థులు ఈ చెత్తను పొడి చెత్త,తడి చెత్త వేరు చేసి పారేసేలా వారిలో చైతన్యం కల్పించారు. తడి చెత్తను కంపోస్టుగా తయారు చేయడానికి ఆయా స్కూల పరిధిలో ప్రత్యేకంగా గుంత తవ్వి అందులో వేశారు.ఈ చెత్తను కంపోస్టుగా తయారు చేయడానికి ప్రత్యేకంగా గుంతలు తవ్వి వాటిని రైతులకు ఉపయోగపడే ఎరువుగా తయారు చేస్తున్నారు.హాస్టళ్ల నుంచి వృథాగా వెళ్లే నీరులో హానికరం కాని నీరు,హానికర నీరు అని రెండుగా విడదీసి, అవి బయటకు వెళ్లడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పొడి చెత్తను రీసైక్లింగ్ కోసం ఆయా పరిధిలోని స్వర్ణ సచివాలయానికి అందజేశారు.మురికి నీరును మున్సిపల్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంటుకు పంపేలా ఏర్పాటు చేశారు.114 పాఠశాలలలో 24,775 మంది విద్యార్థులకు ఇది లబ్ది కలిగింది.ఈ సంస్థల నుంచి ప్రతి నెలా 57.1 టన్నుల తడి చెత్త, 24.5 టన్నుల పొడి చెత్త పోగవుతోంది.ఈ చెత్తద్వారా హాస్టళ్లకు ప్రతి నెలా రూ.2.17 లక్షల ఆదాయం సమకూరుతోందని అనకాప్లి జిల్లా కలెక్టరు వివరించారు.

**సీఎం అభినందనలు**

జీరో వేస్ట్ సంస్థలుగా జిల్లాలో రెసిడెన్షియల్ పాఠశాలను మార్చుతూ అనకాపల్లి జిల్లా కలెక్టర్ చేసిన ప్రయత్నాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు.ఈ మోడల్‌ను అన్ని జిల్లాల కలెక్టర్లు అమలు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమానికి ఒక మంచి పేరు సూచించాలన్నారు. కేవలం ఇంతటితో ఆగకుండా అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో వారి అవసరాలకు సరిపడేలా కూరగాయలు పండించేలా తోటలు సాగు కూడా చేపట్టాలని.తద్వారా కూరగాయల అవసరాల్లో సమృద్ధి సాధించవచ్చున్నారు. ఈ దిశగా కూడా చర్యలు తీసుకోవాలన్నారు.

# వైసీపీలో జాలర్లకు గుర్తింపు...

### సౌత్ లీగల్ సెల్ ప్రెసిడెంట్గా చింతపల్లి లీలా కృష్ణ నియామకం

### దక్షిణ వైఎస్ఆర్సీపిలోకి అడ్వకేట్ల చేరిక

### వాసుపల్లి కీ కృతజ్ఞతలు తెలిపిన లీలా కృష్ణ.



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మార్చి 11:**

వైయస్ఆర్సీపీలో జారల్లకు సముచిత స్థానం కల్పించేలా కృషిచేసిన మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ కి నూతనంగా నియమితులైన సౌత్ లీగల్ సెల్ ప్రెసిడెంట్ చింతపల్లి లీలా కృష్ణ ఆయనను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆసీలమెట్ట కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వాసుపల్లి సమక్షంలో 15 మంది న్యాయవాదులను వైయస్సార్సీపీలో చేరారు. జాలరి కమ్యూనిటీ నుండి రాష్ట్రస్థాయి నుండి నియోజకవర్గం వరకు అనేకమందికి సముచిత స్థానం కల్పించిన వాసుపల్లి కి రుణపడి ఉంటామన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజల పక్షాన న్యాయ పోరాటం చేస్తామని వారు తెలిపారు. లీలా కృష్ణ నియమితుల అవ్వడం పట్ల జాలరి కమ్యూనిటీ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ పార్టీలో చేరిన న్యాయవాదులకు అభినందనలు తెలియజేస్తూ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకునే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జగనన్న సేవలు మళ్లీ రాష్ట్రానికి అవసరమన్నారు. కూటమి ప్రభుత్వంలో అన్ని రంగాలు కుదేలయ్యాయని, ముఖ్యంగా పేదల సంక్షేమ అభివృద్ధి కుంటిపడిందన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు లేక, విద్య వైద్యాన్ని గాలికి వదిలేసారని దుయ్యబట్టారు. మత్స్యకారులు అంటే చంద్రబాబుకు మొదటి నుండి చిన్న చూపేనన్నారు. సముచిత స్థానం కల్పించిన వైఎస్ఆర్సిపి పార్టీని మరింత బలోపేతానికి జాలర్లు అంతా ఏకం కావాలని వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన న్యాయవాదులు ఎం అరుణ్ కుమార్, కే కృష్ణవేణి, ఆర్ చిరంజీవి, ఎస్ మనోహర్, వి జాక్, సత్యనారాయణ, బి శ్రీనివాస్, శ్రీను కాగా ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు దశమంతుల చిన్ని, వార్డు అధ్యక్షుడు దశమంతల మాణిక్యాలరావు, జిల్లా నాయకులు నీలపు లక్ష్మి, మాదాబత్తుల రమేష్, వేణు, మాదుగుల నారాయణమూర్తి, తదితరు పాల్గొన్నారు.

## కేదార్లంక లో వివాహ వేడుకలు కు హాజరైన ఎం ఎల్ సి తోట, మాజీ ఎమ్మెల్యే రాజేశ్వరి ....



**మండపేట సిటిజన్ టైమ్స్ మార్చ్ 11**

మండపేట నియోజకవర్గం కపిలేశ్వరపురం మండలం కేదార్లంక గ్రామంలో బుధవారం జరిగిన అన్యం వారి వివాహ వేడుకకు రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ కమిటీ చైర్మన్ మండపేట వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, రాజోలు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి లు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు.మాజీ ఎం ఎల్ ఏ పాముల రాజేశ్వరి దేవి చాలా కాలం తర్వాత మండలం లోని కేదారలంక వివాహ వేడుకలకు హాజరు అవడం తో మరింత సందడి వాతావరణం నెలకుంది.

## వెల్లంకి లో స్పీడ్ బ్రేకర్ల సమస్యకు పరిష్కారం

**-గ్రామస్థుల హర్షం**



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్ మార్చ్ 11**

ఆనందపురం మండలం వెల్లంకి గ్రామంలో గత కొంతకాలంగా వేధిస్తున్న రోడ్డు భద్రతా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు తక్షణ స్పందన మరియు ప్రత్యేక చొరవతో వెల్లంకి సర్వీస్ రోడ్డుపై నేషనల్ హైవే అథారిటీ అధికారులు రెండు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. వెల్లంకి గ్రామ పంచాయతీ సమీపంలోని సర్వీస్ రోడ్డుపై వాహనాలు మితిమీరిన వేగంతో ప్రయాణిస్తుండటంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తూ, గ్రామస్తులు మరియు పాదచారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ సమస్యను తీవ్రంగా పరిగణించిన వెల్లంకి గ్రామ యువ నాయకులు కాకర సురేష్ కుమార్, గత నెలలో 'పి.జి.ఆర్.ఎస్'కు లేఖ ద్వారా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామస్తుల విన్నపాన్ని స్వీకరించిన వెంటనే ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పందించారు. తక్షణమే నేషనల్ హైవేస్ అధికారులతో మాట్లాడి, ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్నందున యుద్ధ ప్రాతిపదికన స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమస్య పరిష్కరించినందుకు వెల్లంకి గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలను బడిబాట, బంగారుబాట బలోపేతం చేయండి.....






**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్, మార్చి 11**

అంబేడ్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలంలో రాష్ట్ర, జిల్లా విద్యాశాఖ అధికారులు ఆదేశాలు మేరకు మండల విద్యాశాఖ అధికారులు డి కిషోర్ కుమార్, యం వేంకటేశ్వర రావు అధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ సమావేశం మందిరంలో అన్నీ పాఠశాలల ఉపాధ్యాయులకు విద్యార్థుల సంఖ్య పెరుగుదల పై మండల సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ వీరా మల్లిబాబు పాల్గొనినారు. ఎంపీపీ మల్లిబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రతి ఇంటింటికీ తిరుగుతూ తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించలని, భవితకు బంగారు బాట వేసుకోంమని, తల్లిదండ్రులకు తెలియజేయాలని కోరారు. ప్రభుత్వ బడిలో చదువుకునే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం, బూట్లు, సాక్స్, తల్లికి వందనం, ఎస్ ఆర్ కె విద్యార్థి మిత్ర పథకం ద్వారా ఉచితంగా అందిస్తున్నారని, శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా పౌష్టికాహారాన్ని ఉచితంగా అందిస్తున్నారని, దూర ప్రాంతం నుండి వచ్చే విద్యార్థులకు రవాణా చార్జీలు ప్రభుత్వం చెల్లిస్తోంది. ఆహ్లాద కరమైన వాతావరణంలో ఆధునిక హంగులతో స్మార్ట్ క్లాస్ రూమ్ లు విద్యార్థులకు ఆసక్తి కలిగేలా బోధించే సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, కావున ప్రభుత్వ బడిలో లభించే నాణ్యమైన ఉచిత విద్యను పాఠశాల పరిసరాలలో నివసించే ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని, తమ పిల్లలను పాఠశాలలో చేర్పించ వలసినదిగా తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలలలో జాయిన్ చేసేటట్లు చేయాలని మండల విద్యాశాఖ అధికారులు డి.కిషోర్ కుమార్, యం. వెంకటేశ్వర రావు మాట్లాడారు. ఎంపీపీ వీరా మల్లిబాబు చేతులు మీదుగా వివిధ పోటీల విజేతలకు జ్ఞాపికలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ ఏర్పాటుపై సీఎం అభినందనలు

## 6వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా..ఆర్. మహేష్ కుమార్





**అమలాపురం సిటిజన్ టైమ్స్ మార్చి 11**

అమరావతి రాజధాని ప్రాంతంలోని వెలగపూడి సచివాలయంలో నిర్వహిస్తున్న 6వ జిల్లా కలెక్టర్ల సమావేశం తొలి రోజు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా..ఆర్.మహేష్ కుమార్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు,వివిధ శాఖల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు హాజరయ్యారు. సమావేశంలో స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు, దాని అమలుకు రూపొందించిన పది సూత్రాలు, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం, రాష్ట్ర జీఎస్డీపీ లక్ష్యాలు, జిల్లాల్లో అమలవుతున్న పథకాలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు.పీపీపీ ప్రాజెక్టులు, ఆర్టీజీఎస్ సేవలు, సుపరిపాలనలో సాంకేతికత వినియోగం, పెట్టుబడులు, వైద్యారోగ్య రంగం, సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సమర్ధవంతంగా చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మార్చి 13న అన్నదాత సుఖీభవ పథకం మూడో విడత అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఉగాది సందర్భంగా 2.50 లక్షల లబ్ధిదారులకు సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఇంద్రధనస్సు పథకం ద్వారా దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం కుసుమ్ పథకం కింద 3 లక్షల పంప్ సెట్లు అందించనున్నట్లు తెలిపారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తరహాలో "ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్" ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. పాలనలో సాంకేతికత వినియోగాన్ని పెంచాలని, డేటా డ్రివెన్ గవర్నెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ లిటరసీపై దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంను మరింత సమర్ధవంతంగా అమలు చేయాలని, స్వర్ణ గ్రామ,వార్డు కార్యాలయ సిబ్బంది సేవలను అవసరానికి అనుగుణంగా వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కౌలు రైతులకు రుణాలివ్వడంలో ఉన్న అడ్డంకులను తొలగించాలని సూచిస్తూ, "రైతన్నా మీకోసం" కార్యక్రమాన్ని ఈ నెల 16, 17, 18 మరియు 23, 24, 25 తేదీల్లో నిర్వహించాలని పేర్కొన్నారు. రైతులకు నానో యూరియా ఉచిత సరఫరాపై కేంద్రంతో చర్చించాలని అధికారులకు సూచించారు. అమరావతి సచివాలయంలో నిర్వహించిన 6వ జిల్లా కలెక్టర్ల సమావేశం తొలి రోజు కార్యక్రమంలో కోనసీమ జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ పాల్గొన్నారు.ఈ సమావేశానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షత వహించగా, రాష్ట్ర మంత్రులు, శాఖల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు హాజరయ్యారు. సమావేశంలో స్వర్ణాంధ్ర 2047 విజన్, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం, రాష్ట్ర జీఎస్డీపీ లక్ష్యాలు, జిల్లాల్లో అమలవుతున్న పథకాలు, పీపీపీ ప్రాజెక్టులు, ఆర్టీజీఎస్ సేవలు, సాంకేతికత వినియోగం,పెట్టుబడులు, వైద్యారోగ్య రంగం, సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. అన్నదాత సుఖీభవ పథకం మూడో విడత, ఉగాది సందర్భంగా సామూహిక గృహ ప్రవేశాలు, ఇంద్రధనస్సు పథకం ద్వారా దివ్యాంగులకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, కుసుమ్ పథకం కింద పంప్ సెట్లు పంపిణీ వంటి కార్యక్రమాలను ప్రకటించారు. పాలనలో డేటా డ్రివెన్ గవర్నెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ లిటరసీ వినియోగాన్ని పెంచాలని, అలాగే రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు సహాయం కోసం "రైతన్నా మీకోసం" కార్యక్రమాన్ని ఈ నెల 16--18, 23--25 తేదీల్లో నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డా.ఆర్ .మహేష్ కుమార్ మాట్లాడుతూ కోనసీమ జిల్లాలో వలస కార్మికుల సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు వివరించారు. 2024 ఆగస్టు నుంచి మిడిల్ ఈస్ట్ దేశాలకు వెళ్లిన కోనసీమ వాసుల సమస్యలపై ఫిర్యాదులు రావడంతో జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా దృష్టి సారించింది. హైదరాబాద్‌లోని ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్స్ కార్యాలయం సహకారంతో సేకరించిన డేటా ప్రకారం 2017--2024 మధ్య ప్రతి సంవత్సరం సుమారు 3,000--4,000 మంది కోనసీమ నుంచి మిడిల్ ఈస్ట్ దేశాలకు వలస వెళ్తుండగా, 2023--24లో ఈ సంఖ్య సుమారు 14,000కి పెరిగింది. వీరిలో ఎక్కువ మంది హౌస్‌కీపింగ్, కుక్, సెక్యూరిటీ గార్డ్, డ్రైవర్, కార్పెంటర్, లేబర్ వంటి పనులు చేస్తున్నారు. వలసల సమస్యలను పరిష్కరించేందుకు 2025 మార్చిలో కలెక్టరేట్‌లో "కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్" ఏర్పాటు చేసి ఐదుగురు సభ్యులతో హెల్ప్ డెస్క్ ప్రారంభించారు. ఇప్పటివరకు 265 కేసులు నమోదయ్యాయి. హెల్ప్‌లైన్ 1800-425-0488 ద్వారా ప్రతిరోజూ ఫిర్యాదులు అందుతున్నాయి. ఇప్పటివరకు 87 మందిని విదేశాల నుంచి భారత్‌కు తిరిగి తీసుకువచ్చారు. ఉద్యోగ మోసాలపై 41 విచారణలు కూడా నిర్వహించారు. ఈ చర్యలను అభినందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోనసీమలో ప్రారంభించిన ఈ నమూనాను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని సూచిస్తూ రాష్ట్ర స్థాయిలో మైగ్రేషన్ పోర్టల్ ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో ఇలాంటి కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# కేశవ స్వామి ఆదాయం 13 లక్షల రూ 98 వేలు





**ఆత్రేయపురం సిటిజన్ టైమ్స్ మార్చి 11**

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,ఆత్రేయపురం మండలం, ర్యాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారి దేవస్థానం నందు శ్రీ స్వామి వారి సన్నిధిలో దేవదాయ ధర్మదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు బి. నరేంద్ర కుమార్,కార్యనిర్వాహణాధికారి, గ్రేడ్, గ్రూపు దేవాలయములు, ఆత్రేయపురం వారి పర్యవేక్షణలో ఆలయ ఛైర్మన్ ధర్మకర్తల మండలి సభ్యులు, శ్రీ స్వామి వారి సేవకులు, సేవా సమితి సభ్యులు, భక్తులు సమక్షంలో హుండీలు లెక్కింపు జరుపగా 5 నెలల 3 రోజులకు ప్రధాన హుండీల ద్వారా రూ.9,52,522/-లు,అన్నదాన హుండీల ద్వారా రూ.4,45,990/-లు కలిపి రూ.13,98,512/-లు ఆదాయం వచ్చిందని, అర్చకులు,సిబ్బంది, గ్రామస్థులు,భక్తులు, సేవా సభ్యులు పాల్గొన్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# సకాలంలోనే అందించాము.



**వలసపల్లి :( సిటిజన్ టైమ్స్ ): మార్చి:11:**

నూజివీడు నియోజకవర్గం, ముసునూరు మండలం, వలసపల్లి గ్రామంలో ఉన్నటువంటి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్, కొల్లి కృష్ణయ్య, కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ సుమారుగా సొసైటీ నుండి పదకుండు వందల మంది రైతులు ఉన్నారని తెలిపారు. అదేవిధంగా వాళ్లందరికీ సకాలంలోనే బ్యాంకు రుణాలు, సంబంధిత ఎరువులు ఇచ్చామని అన్నారు. పంటలు మొక్కజొన్న, పొగాకు, పామాయిల్ తదితర పంటలు మొదలైనవి పండించారని పేర్కొన్నారు. సిబ్బంది ఎంతమంది ఉన్నారో చెప్పారు. వాళ్లందరికీ దాదాపు నలభై కోట్లు రుణాలు ఇచ్చినట్లు సూచించారు.కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# అల్లం వెల్లుల్లి పేస్ట్ సీజ్.

**హైదరాబాద్ : మార్చి 11: (సిటిజన్ టైమ్స్)**

హబీనగర్ లో టాస్క్ ఫోర్స్ పోలీసులు మహమ్మద్ ఫరూక్ ను అరెస్టు చేశారు. వివరాల్లోకెళ్తే కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్న ముఠా గుట్టు రట్టు చేశారు. . ఒక వేయి ,తొంభై కిలోల కల్తీ పేస్టును గుర్తించారు. అసిటిక్ యాసిడ్, సింథటిక్ కలర్స్, గమ్ము పౌడర్ తో ఈ ప్రమాదకర పేస్టును తయారు చేస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.రెండు వేల పద్దెనిమిది వ సంవత్సరంలోనే గడువు ముగిసిన ఎఫ్ ఎస్ ఎస్ ఏ లైసెన్సుతో హోటళ్ళు, కిరాణా షాపులకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు.



# అమలాపురం పట్టణ దేవతల జాతర మహోత్సవం

### ఆహ్వాన పత్రికను విడుదల చేసిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం సిటిజన్ టైమ్స్ మార్చి 11**

పట్టణంలో వేంచేసియున్న సుబ్బాలమ్మ, నూకాలమ్మ రాజ్యలక్ష్మి అమ్మవార్ల జాతర తీర్థ మహోత్సవాల ఆహ్వాన పత్రికను బుధవారం క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమలాపురం పట్టణ ప్రజలు, భక్తులందరూ ఈ జాతర మహోత్సవాల్లో పాల్గొని అమ్మవార్ల కృపాకటాక్షాలు పొందాలని కోరారు. ఆ త్రిమాతల ఆశీస్సులతో మన నియోజకవర్గం పాడిపంటలతో తులతూగాలని, ప్రతి ఇంటా సౌభాగ్యం వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

# అంగన్వాడీలో ఆహారంపై నిర్లక్ష్యం

### - ఎనిమిది మంది చిన్నారులకు అనారోగ్యం
### -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అండిమేని లీలా ఆగ్రహం వ్యక్తం.

**వి.ఆర్.పురం మార్చి 11( సిటిజన్ టైమ్స్ )**



మండలం లోని నూతుగూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో కల్తీ పాలు, నిల్వ గుడ్లు తినడంతో ఎనిమిది మంది చిన్నారులు అస్వస్థతకు గురైన ఘటనపై మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండి మేని లీల నాగేంద్రప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అంగన్వాడీ కేంద్రాల్లో ఇలాంటి నిర్లక్ష్యం దురదృష్టకరమని అన్నారు. మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలను అధికారులు వెంటనే తనిఖీ చేసి, పిల్లలకు అందించే పాలు, గుడ్లు వంటి ఆహార పదార్థాల నాణ్యతను కఠినంగా పరిశీలించాలని ఆయన డిమాండ్ చేశారు. గడువు తీరిన పాలు లేదా నిల్వ గుడ్లు ఉండే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు.పిల్లల ఆరోగ్యంతో నిర్లక్ష్యం చేయడాన్ని సహించబోమని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# బాలల హక్కుల రక్షణకు మరోసారి బాధ్యతలు చేపట్టిన గాంధీబాబు

**వి ఆర్ పురం మార్చి 11 ( సిటిజన్ టైమ్స్ )**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర బాలల హక్కుల సంరక్షణ కమిషన్ (ఏపీ ఎస్ సి పి సి ఆర్) సభ్యుడిగా గాంధీబాబును మరోసారి నియమించింది. గతంలో 2017 నుంచి 2022 వరకు సభ్యుడిగా పనిచేసిన ఆయన బాలల హక్కుల పరిరక్షణలో విశేష సేవలు అందించారు. ఆ కాలంలో బాలల హక్కుల చట్టాల ప్రకారం అనేక సున్నితమైన కేసులను రాజీలేకుండా పరిష్కరించి బాధిత పిల్లలకు న్యాయం జరిగేలా కృషి చేశారు. గాంధీబాబు గత పీరియడ్‌లో బాలలపై జరుగుతున్న హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన పలు కేసులను పరిశీలించి, బాధితులకు న్యాయం కల్పించడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన అనుభవం, కట్టుబాటు దృష్ట్యా మరోసారి సభ్యుడిగా నియమించడం బాలల సంక్షేమానికి మరింత బలాన్ని ఇస్తుందని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం బాలల హక్కుల పరిరక్షణకు మరింత దృఢత్వాన్ని తీసుకువస్తుందని భావిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బాలలు ఎదుర్కొంటున్న సమస్యలను వేగంగా పరిష్కరించడంలో ఆయన అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని విశ్వసిస్తున్నారు. ఈ సందర్భంగా గాంధీబాబు మాట్లాడుతూ, "బాలల హక్కులను కాపాడటం మాత్రమే కాకుండా వారి భవిష్యత్తును నిర్మించడం కూడా నా బాధ్యతగా భావిస్తున్నాను. పిల్లల సంక్షేమం కోసం చట్టాలు మరింత సమర్థంగా అమలయ్యేలా కృషి చేస్తాను" అని తెలిపారు.ప్రభుత్వం ఈ నియామకం ద్వారా బాలల హక్కుల చట్టాల అమలులో మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకునే దిశగా అడుగులు వేస్తోందని స్పష్టం చేసింది. బాలల అభివృద్ధి కార్యక్రమాలు మరింత ప్రభావవంతంగా అమలయ్యేలా కమిషన్ సభ్యుల పాత్ర కీలకమని అధికారులు తెలిపారు.గాంధీబాబు వంటి అనుభవజ్ఞులైన వ్యక్తి మళ్లీ కమిషన్‌లో చేరడం బాలల హక్కుల రక్షణలో మరో ముందడుగు అని సామాజిక కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

# పాడి ద్వారా ఆదాయాన్ని పెంపొందించు కోవాలి

### పశు సంవర్ధక శాఖ అధికారులు.





**కపిలేశ్వరపురం సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 11**

జాతీయ కృత్రిమ గర్భాధారణ కార్యక్రమంలో భాగంగా బుధవారం కపిలేశ్వరపురం మండలం అచ్యుతాపురం గ్రామంలో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ఆదేశాలు మేరకు లేగ దూడలు ప్రదర్శన నిర్వహించారు. పశు సంవర్ధక శాఖ అధికారులు పరిశీలనలో అందం,ఆరోగ్యం, పోషణవిషయం లో ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానంలో వున్న లేగ దూడలు ను గుర్తించి, వాటి యజమానులకు బహుమతులు అందచేశారు.వ్యవసాయానికి అనుబంధంగా పాడి పశువులు పెంపకం ద్వారా నష్ట భయం లేకుండా అధిక ఆదాయం పొందవచ్చు అని పశు సంవర్ధక శాఖ అధికారులు పాడి రైతులకు సూచించారు. పెయ్యి దూడలు పుట్టుక ద్వారానే పాల ఉత్పత్తి జరిగి రైతన్నకు ఆర్థిక లబ్ది చేరుతుందని, అందువలనే కేవలం 150రూపాయలు కు లింగ నిర్ధారణ వీర్యం ద్వారా పెయ్యి దూడలు పుట్టుక కు ప్రభుత్వం దోహదు పడుతుందని వివరించారు. అలాగే పశువులు ద్వారా చేకూరే పేడ , తొక్కుడు గడ్డివంటి సేంద్రాయ ఎరువులు పంట పొలాలకు వినియోగిస్తే ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ నెల మార్చి 16వ తేదీనుండి పశువులుకు గాలి కుంటు టీకాలు వేస్తారని, పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డి సి ఎమ్ ఎస్ మాజీ చైర్మన్ రెడ్డి ప్రసాద్, రాజమండ్రి డిప్యూటీ డైరెక్టర్ ఎమ్. వెంకటేశ్వర రావు, పశుగణాభివృద్ధి డిప్యూటీ డైరెక్టర్ కె. కాంతారావు, అసిస్టెంట్ డైరెక్టర్ బి. అనితా కుమారి, పశు వైద్యులు వి వి రమణ మూర్తి, కె. లక్ష్మి కుమారి అధిక సంఖ్యలో పాడి రైతులు పాల్గొన్నారు.

## అమలాపురం మున్సిపాలిటీ అభివృద్ధిలో కౌన్సిల్ పాత్ర అభినందనీయం

ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు





**అమలాపురం సిటిజన్ టైమ్స్ మార్చి 11**

మున్సిపల్ కౌన్సిల్ చివరి సమావేశం, వీడ్కోలు సభ బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గత ఐదేళ్లుగా అమలాపురం పట్టణ అభివృద్ధికి సహకరించిన చైర్మన్, కౌన్సిలర్లు , మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే అభినందించారు. పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని,పట్టణ ప్రగతిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్లను ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

## మలికిపురం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం...



**మలికిపురం సిటిజన్ టైమ్స్, మార్చి 11**

డా బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంనకు ఎంపీపీ వెంకట సత్యవాణి అధ్యక్షతన, రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవ మాట్లాడుతూ అమరజీవి జలధార మంచినీటి సరఫరా పథకం ద్వారా సంవత్సర కాలంలో ప్రతి ఇంటి మంచినీటి సమస్య తీరుతుందని, ప్రాజెక్ట్ పనులు మొదలయ్యాయి ఏడాది కాలంలో మొత్తం పూర్తవుతాయని తెలిపారు. మొదటిదశగా తీర ప్రాంత గ్రామాలలో ఈ ప్రాజెక్ట్ మొదలు పెడతామని, ప్రజా ప్రతినిధులు అందరూ దగ్గరుండి పనులు పర్యవేక్షించాలని కోరారు. అనేక రోడ్ల నిర్మాణం నియోజకవర్గంలో చేసుకున్నామని భవిష్యత్తులో మరికొన్ని రోడ్ల నిర్మాణాలు చేపడతామని తెలిపారు. హెల్త్, ఎడ్యుకేషన్ మీద భవిష్యత్తులో పూర్తి స్థాయిలో దృష్టి సారిస్తానని తెలియాజేశారు. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం రాజోలు నియోజకవర్గంలో చేపడతామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డైరక్టర్ జి నరసింహారావు, ఏఎంసీ చైర్మన్ కేతా వెంకటలక్ష్మి, ఎం డి ఓ, ఎమ్మార్వో లు పర్యవేక్షకులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సచివాలయం కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న కాకినాడ కలెక్టర్





**కాకినాడ సిటిజన్ టైమ్స్,11**

రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర మంత్రులతో బుధవారం నుండి రెండురోజుల పాటు జరగనున్న జిల్లా కలెక్టర్ల సదస్సులో మొదటిరోజు బుధవారం సదస్సులో పాల్గొన్న కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్. కలెక్టర్ల సమావేశానికి హాజరైన మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు. మొదటి రోజు కలెక్టర్ల సమావేశంలో స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు, పది సూత్రాలు, స్వచ్ఛాంధ్ర, జీఎస్డీపీ లక్ష్యాలు, జిల్లాల్లో విజయవంతమైన కార్యక్రమాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. పీపీపీ ప్రాజెక్టులు, ఆర్టీజీఎస్, సుపరిపాలనలో సాంకేతికత, పెట్టుబడులు, వైద్యారోగ్యం, సూపర్ సిక్స్ పథకాలపై చర్చ జరిగింది.

# మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం...

వంటా వార్పు మరియు నూతన దంపతులకు క్విజ్ కార్యక్రమం.. -కార్యక్రమంలో పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ సిహెచ్ఎస్కే దుర్గాదేవి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం బి. దుర్గారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు సారమ్మ,వీరలక్ష్మి....






**పిఠాపురం/యు. కొత్తపల్లి (సిటిజన్ టైమ్స్)మార్చి 11**

కాకినాడ జిల్లా, పిఠాపురం నియోజకవర్గం, యు. కొత్తపల్లి మండలం, కొత్త మూలపేట గ్రామంలో బుధవారం మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మీ ఆదేశాలతో,పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సిహెచ్ ఎస్కె దుర్గాదేవి ఆధ్వర్యంలో, కొత్త మూలపేట గ్రామం అంగన్వాడి సెంటర్ నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సిహెచ్ఎస్ దుర్గాదేవి మాట్లాడుతూ, వంటల కార్యక్రమం ఉద్దేశం మహిళల బాధ్యతలను భర్త ప్రేమ పూర్వకంగా పంచుకోవడమే. తద్వారా సత్సంబంధాన్ని మెరుగుపరచడం. వారంలో కనీసం ఒక్కసారైనా వంట చేస్తే దంపతుల మధ్య, కుటుంబంలో ఊహకు అందని సత్ఫలితాలు చూడొచ్చు. మిషన్ శక్తి, అంతర్జాతీయ వారోత్సవ వేడు కల్లో పురుషుల వంట కార్యక్రమం ఒక భాగం. ఈ కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం చేశామని పురుషుల నుంచి విశేష స్పందన వచ్చిందని వంట చేసిన ప్రతి వ్యక్తి ఎంతో సానుకూలంగా స్పందించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్వచ్ఛమైన చిరుధాన్యాలతో మగాళ్లు వంటలు చేసి ఆశ్చర్యపరిచారు. కొర్రల పులిహోర, అరికెల బూరెలు, జొన్నల వడలు, కొర్ర పాయసం, ఆకుకూర పకోడీలు, రాగి కట్లెట్లు, మిల్లెట్స్ లడ్డూలు, జొన్న రొట్టెలు, ఇలా చిరుధాన్యాలతో చేసిన పదార్థాలను రుచికరంగా వండి వం టల్లో రారాజులమని రుజువు చేశారు. వీటిని తిన్న వారంతా అద్భుతం అంటూ పొగడకుం డా ఉండలేకపోయారు. చిన్నపిల్లలైతే లొట్ట లేసుకొని మరీ లాగించేశారు. తండ్రి వంట చేస్తుంటే పలు సెంటర్లలో పిల్లలు మురిసిపోయారు. కౌన్సిలర్ బి దుర్గారావ్ అని మాట్లాడుతూ మిషన్ శక్తి కార్యక్రమ నిర్వహణలో భాగంగా వంట ప్రదర్శనల వేదికగా బాలల రక్షణ, మహిళల భద్రత, బాల్యవివాహాల అనర్థాలు, బాలిక విద్య ప్రాధాన్యత, గర్భస్థ శిశు లింగ నిర్ధారణకు పాల్పడితే తీసుకునే చర్యలు, బేటీ బదావో - బేటీ పడావో వంటి అంశాలపై వచ్చిన మహిళలకు, పురుషులకు అవగాహన కల్పించారు. ఈ వంటల పోటీలు, మరియు క్విజ్ కాంపిటీషన్లో, గెలుపొందిన జంటలకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ సి ఎస్ డబ్ల్యు చంద్రిక , కొత్త మూలపేట జిఎంఎస్కే కృష్ణవేణి, మహిళలు, స్థానిక పురుషులు, అంగన్వాడీ కార్యకర్తలు,పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవంలో-ఎమ్మెల్యే

మహిళల సంక్షేమంతోనే కుటుంబం, సమాజం, దేశం సుభిక్షంగా ఉంటుందని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు.





**జంగారెడ్డిగూడెం :( సిటిజన్ టైమ్స్ ): మార్చి 11**

మహిళల సంక్షేమంతోనే కుటుంబం, సమాజం, దేశం సుభిక్షంగా ఉంటుందని మహిళాభి వృద్ధితో దేశ ప్రగతి సాధ్యమని, మహిళా సాధికారతకు వివిధ పథకాల అమలులో రాష్ట్రం ప్రథమస్థానంలో నిలిచిందని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఆలపాటి గంగ భవాని ఫంక్షన్ హాల్ లో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలను సాలు వాళ్లతో సత్కరించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఏ పథకం ప్రారంభించిన మహిళలకే ప్రాధాన్యం ఇస్తున్నారని. మహిళలు సామాజిక, ఆర్థిక పురోగతి సాధించడానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని.మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం వన్ స్టాప్ సెంటర్, 181, 1098 హెల్ప్లైన్లు 24 గంటలు సేవలందిస్తున్నాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేస్తుందని. స్త్రీ నిధి, ఉన్నతి పథకాల ద్వారా కూడా మహిళ లకు ఆర్థిక సహాయం అందుతోందని. రక్షణ చట్టంలో మహిళలకు రక్షణగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని ఈరోజు ప్రతి రంగంలో మహిళలు ముందంజలో ఉండడమే ఒక నిదర్శనం అని ప్రతి ఒక్క మహిళ ఒక శక్తిగా మారాలని ఏపీ ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచిత బస్సు ప్రయాణం లో మహిళలు సంతోషపడుతున్నారని,ఎక్కడికి వెళ్లాలన్న ఆధార్ కార్డుతో ఆంధ్రప్రదేశ్ మొత్తం ప్రయాణం చేయడానికి కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని ఎమ్మెల్యే రోషన్ అన్నారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల కూటమి నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే వేగుళ్ళ...

రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు



**మండపేట సిటిజన్ టైమ్స్ మార్చ్ 11**

తన కళ్ళెదురుగా జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించి ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తన మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే మండపేట నుండి ద్వారపూడి వైపు వెళుతున్న ఆటో, ద్వారపూడి నుండి మండపేట వస్తున్న మోటార్ సైకిల్ తాపేశ్వరం మలుపులో రెండూ ఒకదానినొకటి ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాద తీవ్రతకు ఆటో పల్టీ కొట్టింది. దీంతో ఆటో లో వెళుతున్న ఆరుగురు, మోటార్ సైకిల్ పై వస్తున్న ఇద్దరూ గాయాలపాలయ్యారు. సరిగ్గా అదే సమయంలో అటుగా వస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఈ ప్రమాదాన్ని చూసి వెంటనే స్పందించారు. మరో ఆలోచన లేకుండా క్షతగాత్రులను తన కారు లో మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులతో మాట్లాడి బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వేగుళ్ళ సేవాభావాన్ని పలువురు ప్రశంసించారు.

# ఎన్నిసార్లు చెప్పినా.... ఏలూరు జీజీహెచ్ సిబ్బంది తీరు మారదా?

పేషెంట్ల పట్ల ఇంత నిర్లక్ష్యం ఏంటి?

ఏలూరులో శిశువు మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోండి.

ఏలూరు ఆర్.ఎం.ఓ కు మంత్రి సీరియస్ వార్నింగ్.

ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిపై మంత్రి పార్థసారథి సీరియస్.

**అమరావతి :( సిటిజన్ టైమ్స్ ): మార్చి:11**



ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యానికి శిశువు మృతిచెందిన ఘటనపై రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార మరియు పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి సీరియస్ అయ్యారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్ల పట్ల సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం బాగోలేదని అసహనం వ్యక్తం చేశారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో బిజీబిజీగా ఉన్న మంత్రికి ఏలూరు జీజీహెచ్ లో జరిగిన విషయం తెలిసిన వెంటనే ఘటనపై ఆరాతీశారు. గతంలో ఇలాంటి ఘటనలు జరిగిన సందర్భంలో జాగ్రత్తగా ఉండాలని, పేషెంట్లను జాగ్రత్తగా చూసుకోవాలని ఎన్నిసార్లు చెప్పినా ఏలూరు జీజీహెచ్ సిబ్బంది తీరులో ఏమాత్రం మార్పు రాకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని ఏలూరు జీజీహెచ్ ఆర్.ఎం.ఓ పై మండిపడ్డారు. తాజాగా నూజివీడు నియోజకవర్గం, ముసునూరు మండలం, గోపవరం గ్రామానికి చెందిన మహిళ నాగలక్ష్మి డెలివరీ నిమిత్తం ఏలూరు జీజీహెచ్ లో చేరారు. నాగలక్ష్మికి డెలివరీ చేయాల్సిన డాక్టర్ అథియా డెలివరీ డేట్ ఇంకా రాలేదనే కారణంతో డెలివరీ ఆలస్యం చేశారని, దీంతో శిశువు మృతిచెందిందని నాగలక్ష్మి కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ ఘటనపై ఏలూరు జీజీహెచ్ ఆర్.ఎం.ఓ కు మంత్రి కొలుసు పార్థసారథి ఫోన్ చేసి ఘటనపై ఆరా తీశారు. శిశువు చనిపోయిన విషయాన్ని నాగలక్ష్మి కుటుంబ సభ్యులకు చెప్పకుండా దాచి, బాధ్యత లేకుండా వెళ్లిపోవడం ఏంటని నిలదీశారు? గతంలోనూ నూజివీడు నియోజకవర్గానికి చెందిన వారి విషయంలోనూ ఏలూరు జీజీహెచ్ సిబ్బంది అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించారని మంత్రి మండిపడ్డారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేయాలని, తనకు నివేదిక ఇచ్చి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్.ఎం.ఓ ను మంత్రి పార్థసారథి ఆదేశించారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం అయితే ఎవర్నీ సహించేది లేదని తేల్చిచెప్పారు.

## రాష్ట్ర ఎస్సీ సెల్ సమావేశానికి బయలుదేరిన వైఎస్ఆర్సిపి శ్రేణులు

జండా ఊపి ప్రారంభించిన వైఎస్ఆర్సిపి కి గన్నవరం కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు



**అయినవిల్లి సిటిజన్ టైమ్స్ మార్చి 11**

డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజవర్గం అయినవిల్లి మండలం నుండి, కాకినాడ సూర్య కళామందిర్లో జరగబోయే రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం, వర్క్ షాప్ జరిగే కార్యక్రమానికి అయినవిల్లి మండలంలో కోఆర్డినేటర్ స్వగృహం నందు బయలుదేరిన నాయకులకు కార్యకర్తల ర్యాలీకి జెండా ఊపి కార్యక్రమం ప్రారంభించిన పి.గన్నవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరుపు శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు, పి.గన్నవరం నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, పిగన్నవరం నియోజవర్గ 4 మండలాల అధ్యక్షులు 4 మండలాల ఎస్సీ సెల్ నాయకులు పాల్గోన్నారు.

# ముమ్మిడివరం నగర పంచాయతీ అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు)





**ముమ్మిడివరం సిటిజన్ టైమ్స్ మార్చి 11**

నగర పంచాయతీ బడ్జెట్ సమావేశం చైర్ పర్సన్ కమిడీ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశం ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగర పంచాయతీ అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం అన్నారు. గత ప్రభుత్వం నగర పంచాయతీ అభివృద్ధిని విస్మరించిందని, తాను గతంలో చేసిన అభివృద్ధి కనబడుతుందని అన్నారు. జనాభా లెక్కలు పూర్తయిన తర్వాత ఎన్నికలు జరుగుతాయని, రాబోయే నూతన జనరల్ బాడీ వచ్చే సమయానికి పార్టీలకు అతీతంగా అన్ని వార్డుల్లో నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరిస్తానని అన్నారు. నగర పంచాయతీ ఆదాయం అంతంతమాత్రంగానే ఉందని, ప్రభుత్వం వద్ద నిధులు కొరత కూడా ఉందని, ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు చెల్లించేందుకు కష్టతరం అవుతుందని అన్నారు. 160 కోట్ల రూపాయలతో త్రాగునీటి సదుపాయం కొరకు టెండర్లు పిలిచామని, నగర పంచాయతీలు డ్రైనేజీ మెరుగుదలకు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్ళామని అన్నారు. రోడ్ల విషయంలో ఎంపీ ల్యాండ్స్ నుండి నిధులు మంజూరు చేయవలసిందిగా ఎంపీ హరీష్ బాలయోగి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ఎన్నికలు జరిగే వరకు స్పెసల్ ఆఫీసర్ పాలన వస్తుందని, ఉద్యోగులు విధులలో నిర్లక్ష్యం అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సమావేశంలో చైర్మన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తనను ఈ స్థాయికి తీసుకొచ్చిన ప్రజానీకానికి, గత ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ కి, చిట్టి రాజు, రాజబాబు, గుత్తుల సాయి తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఫ్లోర్ లీడర్ ములపర్తి బాలకృష్ణ మాట్లాడుతూ చైర్మన్ కి తనకు అభివృద్ధి విషయంలో గొడవలు వచ్చినప్పటికీ తరువాత సర్దుకుపోయేవారుమని అన్నారు. ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ఇచ్చిన ఫ్లోర్ లీడర్ బాధ్యతను నిర్వర్తించానని అన్నారు. ఐదవ వార్డులో రాజకీయ జీవితం ప్రారంభించి ఎంపీటీసీగా, కౌన్సిలర్ గా బాధ్యతలను ప్రజల అప్పజెప్పారని, వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పత్రికా సోదరులు వాస్తవాలు రాస్తూ వారి వార్తల ద్వారా ప్రజలను అప్రమత్తం చేసే వారని అన్నారు. 9వ వార్డు కౌన్సిలర్ అడబాల సతీష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బుచ్చిబాబు 46 లక్షలు నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించారని అన్నారు. మరో కౌన్సిలర్ దివి మహాలక్ష్మి మాట్లాడుతూ 2001 నుండి తమన గెలుపుకి సహకరిస్తున్న ప్రజానికానికి కృతజ్ఞతలు తెలియజేశారు. మరో కౌన్సిలర్ కడలి సౌజన్య నాగు మాట్లాడుతూ పత్రికా విలేకరులు వారు రాస్తున్న వార్తలను తమ వార్డు ప్రజలు తెలుసుకుని ఫాలో అవ్వే వారిని, అభివృద్ధి విషయంలో సచివాలయ సిబ్బంది మున్సిపల్ అధికారులు సహకరించారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మరో కౌన్సిలర్ బొంతు సత్య శ్రీనివాస్ మాట్లాడుతూ 2014లో మూడు ఓట్లు తేడాతో ఓటమి చెందానని, ప్రస్తుతం ఒక ఓటు తో గెలిచి ప్రజలకు అభివృద్ధిలో సహకరించానని అన్నారు. సమావేశం అనంతరం కౌన్సిల్ సభ్యులందరకు సాలువతో ఎమ్మెల్యే బుచ్చిబాబు సత్కరించారు. అదేవిధంగా కమిషనర్ పెన్నమరాజు రవి వర్మను, సానిటేషన్ ఏఈ కే శ్రీనివాసు ను ఘనంగా సత్కరించారు.

## బోడ నాగ భూషణంను పరామర్శించిన ఎమ్మెల్యే రోషన్





**లింగాపాలెం (సిటిజన్ టైమ్స్) మార్చి 11**

ఇటీవల అస్వస్థత గురైనమాజీ ఎంపీటీసీ, మాజీ సొసైటీ డైరెక్టర్ బోడ. నాగభూషణమును శాసనసభ్యులు రోషన్ కుమార్ మంగళవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బోడ నాగ భూషణం గురైన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే రోషన్ కుమార్ పాత చింతలపూడి లోని ఆయన స్వగృహానికి వెళ్లి నాగభూషణం ను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయనకు అందుతున్న వైద్య సేవలు చికిత్స విధానంను అడిగి తెలుసుకున్నారు. నాగభూషణం అనారోగ్యం నుండి త్వరితగతిన కోలుకొని యధా ప్రకారం జనజీవనంలోకి రావాలని రోషన్ కుమార్ ఆకాంక్షించారు.

## అక్షర ఆంధ్రావల్లాస్ పరీక్ష నిర్వహణపై వయోజన విద్యాశాఖ సూచనలు

**కాకినాడ సిటిజన్ టైమ్స్ మార్చి 11**

మార్చి 15–న అక్షర ఆంధ్రా ఉల్లాస్ ఫ్లనాట్ 2025–26 పరీక్షల నిర్వహణ పై డ్వామా పీడీ శ్రీ మతి అడపా వెంకట లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీసి లో ఏపీవో లు ఎఫ్. ఏ యాప్ లో హాజరు, పరీక్షల నిర్వహణ లో పాటించవలసిన నిబంధనల పై వయోజన విద్యా శాఖ ఉపసంచాలకులు పసుపులేటి పోశయ్య గణాంక సహాయకులు సునీల్ ఆనందబాబు పోలిశెట్టి రాజేష్ డ్వామా కార్యాలయ సిబ్బంది సూచనలు చేశారు.



# గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం

**ప్రగడవరం:( సిటిజన్ టైమ్స్ ): మార్చి:11**

ఏలూరు జిల్లాచింతలపూడి మండలం ప్రగడవరం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా కొత్త చట్టాలు, సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో దొంగతనాలు నిరోధించడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ టీ. క్రాంత్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంత్ కుమార్ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో నేరాలు అదుపులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండి, హెల్మెట్ ధరించాలని సూచించారు. సైబర్ మోసాలకు గురికాకుండా అందరూ జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఎస్సై సతీష్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించడానికి గ్రామస్తుల సహకారం అవసరమని అన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారికి అపరాధ రుసుము వేయకుండా హెల్మెట్లు కోని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండని బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడితే 8 సంవత్సరాల జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు. గ్రామంలో యువకులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా పెద్దలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రగడవరం తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, యర్రంపల్లి సొసైటీ చైర్మన్ తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి (చినబాబు), మాజీ సర్పంచ్ తొమ్మండ్రు రామారావు, భీమిరెడ్డి వీరవెంకట సత్యనారాయణరెడ్డి, టీడీపీ నియోజకవర్గ క్లస్టర్ బుద్దాల నాగు, కొమ్ము తిరుపతిరావు, బేతి నాగేసు, భేతిలక్ష్మడు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



# పరిపాలన అద్భుతం



**నూజివీడు:( సిటిజన్ టైమ్స్) మార్చి 11**

నూజివీడు నియోజకవర్గం, ముసునూరు మండలం, సూరేపల్లి, యల్లాపురం గ్రామ కార్యదర్శి లు కె నాగ శిరోమణి, రభ్య సుల్తాన్ ఇంటర్వ్యూలో భాగంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే కూటమి ప్రభుత్వం పాలన అద్భుతం అని తెలిపారు. ఆయా పంచాయితీలలో డ్రైనేజీ, సిసి రోడ్లు, వీధి దీపాలు, మంచినీటి సౌకర్యం పెన్షన్లు గురించి వివరించి చెప్పారు. వాళ్ల సచివాలయాలలో ఎంతమంది సిబ్బంది ఉన్నారో పేర్కొన్నారు. ఇంటి పన్నుల కూడా సూచించారు. గ్రామీణ పంచాయతీరాజ్ శాఖ అద్భుతంగా పనిచేస్తుందని వాళ్ల సంతోషాన్ని వ్యక్త పరిచారు. గ్రామాలలోనే కాకుండా రాష్ట్రంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందాయని వాళ్లు అనడం జరిగింది. గ్రామీణ పంచాయతీరాజ్ శాఖ నుంచి ఆ గ్రామాలకు వచ్చిన నిధులు గురించి, వాటిని వేటికి ఉపయోగించారో పేర్కొన్నారు. ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని అనడం జరిగింది.



## పశువులకు 'గాలికుంటు వ్యాధి' టీకాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఆనందరావు

**అమలాపురం సిటిజన్ టైమ్స్ మార్చి 11**

క్యాంపు కార్యాలయం వద్ద 'జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం'లో భాగంగా, పశువులకు సోకే గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పశుపోషకులు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశువులకు ఉచితంగా టీకాలు వేయించుకోవాలని కోరారు. పాడి రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



## బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌ను అందించండి -ఎమ్మెల్యే దేవ ..



**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్, మార్చి 11**

అంబెద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం, సఖినేటిపల్లి మండలం మోరి గ్రామంలోని మోరి పి హెచ్ సి లో ఈరోజు ఉదయం 14 15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్‌ను నివారించే హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ను శాసనసభ్యులు దేవ వరప్రసాద్ ప్రారంభించారు. బాలికల ఆరోగ్య రక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకుని, తల్లిదండ్రులు తమ కుమార్తెలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం జె సికిలె బస్సు కింద మోపెడ్...



**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్, మార్చి 11:**

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం మూడుతూముల కాలువ రోడ్డు లో పాముల్లోల కాలువ పై ఉన్న వంతెన కార్నర్లో యాక్టివా మోటార్ సైకిల్ బస్సు టైర్ కింద పడింది. డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల స్పీడుగా మలుపు తిప్పడం వల్ల ఈ యాక్సిడెంట్ అయినట్లు స్థానికులు తెలియజేశారు. స్కూటర్ నడుపుతున్న వ్యక్తి కాలువ నీటిలో పడి నట్లు, సురక్షితం గా ఉన్నారు. పిల్లలు ఉన్న బస్సు ను అంత నిర్లక్ష్యంగా డ్రైవర్ వ్యవహరించడం బాధాకరమని, అధికారులు బస్సులపై తగు చర్యలు తీసుకోవాలని, బిజెపి మండలాధ్యక్షులు పి సురేష్ పత్రికా సమావేశంలో తెలియజేశారు.

## చించినాడ బ్రిడ్జ్ పై 14 రోజుల పాటు రాకపోకలు నిలుపుదల... జె సి.



**మలికిపురం సిటిజన్ టైమ్స్, మార్చి 11:**

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం మండలం లో ఉన్న చించినాడ బ్రిడ్జ్ పై బేరింగ్ రీప్లేస్మెంట్ పనులు కారణంగా మార్చి 12, 15, 18, 21, 24, 27, 30, ఏప్రియల్ 2, 5, 8, 11, 16, 21, 26, తేదీలలో మొత్తం 14 రోజుల పాటు రాత్రి 12 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు రాకపోకలను నిలుపుదల చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ పి నీశాంతి బుధవారం తెలియజేశారు. జాతీయ రహదారులుభవణాల శాఖ చేపట్టిన మరామతుల పనులను ప్రయాణికులు సహకరించాలని, తమ ప్రయాణమును దానికి తగ్గట్లు ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఇఫ్తార్ విందుకు రావాలంటూ ముస్లింల ఆహ్వానం



**లింగాపాలెం ( సిటిజన్ టైమ్స్ ) మార్చి 11**

పవిత్ర రంజాన్ నెల ఉపవాస దీక్ష విరమణ సమయం ( ఇఫ్తార్) లో పాల్గొనాలని మసీద్ కమిటీ చైర్మన్ , కార్యదర్శి మరియు ముస్లిం పెద్దలు బుధవారం శాసనసభ్యులు రోషన్ కుమార్ గారిని ప్రేమతో ఆహ్వానించారు. ముస్లింలు ఎంతో పవిత్రంగా పాటించే రంజాన్ ఉపవాస దీక్షలు, దైవారాధన సమాజానికి ఆదర్శనీయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈనెల 15వ తేదీ సాయంత్రం ముస్లిం సమాజంతో ఇఫ్తార్ విందు లో పాల్గొంటామని పేర్కొన్నారు.

# ఎడ్ల పందాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల

కొనకనమిట్ల, సిటిజన్ టైమ్స్, మార్చి 11:

మండలంలోని వెలుగొండ శ్రీ లక్ష్మీ సమేత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఎడ్ల పందాల పోటీలను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి బుధవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి ఆలయ ఈఓ చెన్నకేశవ రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ కుందూరు కాశీరెడ్డి శాలువా కప్పి పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతీయ స్థాయి ఎడ్ల పందాల పోటీలను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయ క్రీడలను పరిరక్షించడం ఎంతో అవసరమని తెలిపారు. రైతుల జీవన విధానంతో ముడిపడి ఉన్న ఎడ్ల పందాలు గ్రామీణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ పోటీల్లో రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా ఎడ్ల యజమానులు



తమ ఎడ్లతో పాల్గొనడం విశేషం. పోటీలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. పోటీల నిర్వహణకు ఉత్సవ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు



అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ కొరతపై జరుగుతున్న ప్రచారం అవాస్తవం

### బిజెపి రాష్ట్ర నేత డా. ఏలూరి రామచంద్రారెడ్డి



మార్కాపురం, సిటిజన్ టైమ్స్, మార్చి 11:

రాష్ట్రంలో వంట గ్యాస్ కొరత ఏర్పడిందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో అపోహలు కలిగించే విధంగా కొన్ని రాజకీయ పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. దేశంలో వంట గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని, కాంగ్రెస్ వంటి పార్టీలు కృత్రిమ కొరత సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ప్రజలు ఈ విధమైన అపోహలను నమ్మకుండా వాస్తవాలను గుర్తించాలని ఆయన కోరారు. గల్ఫ్ యుద్ధం కారణంగా భారత్ లో గ్యాస్ ఇబ్బందులు తలెత్తుతాయని గ్రహించి కేంద్ర ప్రభుత్వం అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుందని ఆయన అన్నారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశ అవసరాలకు మించి ఇంధన నిల్వలను సమకూర్చిందని, అవసరమైనప్పుడు ఉపయోగించుకునేలా ప్రత్యామ్నాయ మార్గాలను కూడా సిద్ధంగా ఉంచిందని ఆయన తెలిపారు. దేశ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

# టెన్త్ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం

### హాల్ టికెట్ చూపించి ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం కల్పించిన ఆర్టీసీ యాజమాన్యం.

### - గిద్దలూరు ఆర్టీసీ ఇన్చార్జి డిపో మేనేజర్ మౌనిక.

### ఈనెల 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు




కొమరోలు, సిటిజన్ టైమ్స్, మార్చి 11:

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కొరకు ఆర్టీసీ యాజమాన్యం ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని గిద్దలూరు ఆర్టీసీ ఇన్చార్జి డిపో మేనేజర్ మౌనిక తెలిపారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఈనెల 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి .16వ తేదీన తెలుగు పరీక్ష, 18 హిందీ పరీక్ష ,21న ఇంగ్లీష్, 23న గణితం, 25న ఫిజికల్ సైన్స్ ,28న నేచురల్ సైన్స్,,30న సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహించేందుకు విద్యాశాఖ నిర్ణయించి టైం టేబుల్ ను విడుదల చేసింది .ఆ మేరకు విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యేందుకు సంసిద్ధులవుతున్నారు. అయితే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు హాజరయ్యే విద్యార్థులకు ప్రోత్సాహకారంగా ఆర్టీసీ యాజమాన్యం తమ వంతుగా సౌకర్యాలు కల్పించేందుకు ముందుకు వచ్చింది. విద్యార్థులు తమ ఇంటి నుంచి పరీక్ష కేంద్రానికి వెళ్లేందుకు, అలాగే పరీక్ష ముగిసిన తరువాత పరీక్షా కేంద్రం నుండి ఇళ్లకు చేరేందుకు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించింది. విద్యార్థులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అందజేసిన హాల్ టికెట్ ను బస్సు కండక్టర్ కు చూపించి ఉచితంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సాగించవచ్చని ఆర్టీసీ యాజమాన్యం తెలియజేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని మౌనిక చెప్పారు. దీనితో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ,ఆర్టీసీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# రేపు శ్రీ కవయిత్రి మొల్ల జయంతి

### జె.సిని అహ్వానించినా కుమ్మర సంఘం కమిటీ

మార్కాపురం, సిటిజన్ టైమ్స్, మార్చి 11:

శ్రీ కవయిత్రి మొల్ల జయంతి కి మార్కాపురం జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులని శాలివాహనం కుమ్మర సంఘం మార్కాపురం కమిటీ సభ్యులు ఆహ్వానించారు. తొలి తెలుగు కవయిత్రిగా చిరస్మరణీయ స్థానం పొందిన కవయిత్రి మొల్ల(ఆతుకూరి మొల్లమాంబ) జయంతిని 13వ తేదీన స్థానిక తర్లుపాడు రోడ్డులోని మున్సిపల్ పార్కు దగ్గర శ్రీశ్రీశ్రీ మొల్లమాంబ జయంతి ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మార్కాపురం జాయింట్ కలెక్టర్ ని కలిసి మొల్లమాంబ జయంతి హాజరుకావాలని కోరినట్లు చెప్పారు. ఆయన వెంటనే స్పందిస్తూ ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని ఆయన తెలిపారని అన్నారు. దీంతో కుమ్మరి సభ్యులందరూ ఆయనకి ధన్యవాదాలు తెలిపారు.



# బాలకేశవరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు మజ్జిగ పంపిణీ



సి ఎస్ పురం, సిటిజన్ టైమ్స్, మార్చి 11:

మండలంలోని కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ లో విద్యార్థులకు వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మజ్జిగ పంపిణీ తన సొంత నిధులతో బుధవారం కోవిలంపాడు తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి స్వచ్ఛందంగా చేపట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ స మండుతున్న ఎండల మధ్య విద్యార్థులకు చల్లదనాన్ని అందించేందుకు ప్రతిరోజూ సుమారు 200 మంది విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేయడం ద్వారా ఉపశమనం కలిగిస్తున్న పాఠశాల సిబ్బంది అమడసాని బాలకేశవరెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా బాలకేశవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఎండలను దృష్టిలో పెట్టుకొని వారికి తగిన సహాయం అందించడం తన కర్తవ్యంగా భావించానన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మూరం మస్తాన్ రెడ్డి చొరవతో గత సంవత్సరం కూడా పాఠశాలలో దాతల సహకారంతో ఉచిత మంచినీరు మజ్జిగ అందించారని చెప్పారు అలాగే పాఠశాల అభివృద్ధికి సిమెంటు బల్లలు ఏర్పాటు చేయడం వంటి పలు సేవా కార్యక్రమాలను దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు డి మోహన్ రెడ్డి, నారాయణస్వామి దేవస్థాన కమిటీ మాజీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, విద్యా కమిటీ చైర్మన్ యం మస్తాన్ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి షేక్ రజాబ్ బాషా, సందలూరి పెద్ద కాశయ్య, కాలువ నరసయ్య, షేక్ ఖలీల్, ముడియాల గోపి, షేక్ నాయబ్ రసూల్, పాసిం సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ఎమ్మెల్యే ఉగ్ర లక్ష్యం

### మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్

సి ఎస్ పురం, సిటిజన్ టైమ్స్, మార్చి 11:

కనిగిరి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఒంగోలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషి చేస్తున్నారని మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి పట్టణంలోని అమరావతి ప్రాంగణంలో గురువారం ఉదయం 9 గంటలకు మెగా జాబ్ మేళాను జననీ చారిటబుల్ ట్రస్ట్ మరియు మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ సర్వీస్ సంస్థల సహకారంతో ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఏర్పాటు చేశారని తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్ చదివిన అభ్యర్థులు ఈ జాబ్ మేళాకు హాజరై అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మహిళలకు 18 నుంచి 28 సంవత్సరాల వరకు, పురుషులకు 18 నుంచి 26 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలని తెలిపారు. అభ్యర్థులు టీసీ, మార్కుల జాబితా, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ వివరాలు, రెండు ఫోటోలు, అలాగే ఒరిజినల్ మరియు జిరాక్స్ ప్రతులను వెంట తీసుకురావాలని సూచించారు. మండలంలోని 23 గ్రామ పంచాయతీల టిడిపి అధ్యక్షులు తెలుగుదేశం



పార్టీ బిజెపి జనసేన పార్టీ నాయకులు తమ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు సమాచారం అందించి జాబ్ మేళా కు తీసుకురావాలని ఆయన కోరారు ఈ జాబ్ మేళా ద్వారా అనేకమందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# యానాది కుటుంబాలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

### తహసిల్దార్‌కు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ వినతి



సి ఎస్ పురం, సిటిజన్ టైమ్స్, మార్చి 11:

కనిగిరి పట్టణానికి సమీపంలో ఉన్న జగనన్న కాలనీ పరిసర ప్రాంతంలో నివసిస్తున్న షెడ్యూల్డ్ తెగలకు చెందిన యానాది కుటుంబాలకు ఇంటి నివేశ స్థలాలు మంజూరు చేయాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ బుధవారం తహసిల్దార్ జయలక్ష్మిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి పట్టణానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న జగనన్న కాలనీ ఉత్తర భాగంలో సుమారు 50 కుటుంబాలకు చెందిన యానాది గిరిజనులు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారని తెలిపారు. కొండ ప్రాంతంలో ఇల్లు లేక, ఇంటి స్థలం లేక తీవ్ర ఇబ్బందులతో చాలా దయనీయ పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. జగనన్న కాలనీలో ఇప్పటికే సుమారు 1250 మందికి ఇంటి నివేశ స్థలాలు మంజూరు చేసినప్పటికీ ఇంకా సుమారు 300 స్థలాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆ ప్రాంతంలో నివసిస్తున్న కుటుంబాలు అన్నీ నిరుపేదలే కావడంతో ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఇంటి స్థలాలు పొందేందుకు అర్హులని చెప్పారు. కావున వెంటనే అర్హులను గుర్తించి జగనన్న కాలనీలో ఖాళీగా ఉన్న ఇంటి స్థలాలను వారికి మంజూరు చేయాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ జయలక్ష్మిని అబ్దుల్ గఫార్ విజ్ఞప్తి చేశారు.

# కందులు కొనుగోలు కేంద్రం పరిశీలన

### మండల వ్యవసాయాధికారి పి మధుబాబు



సి ఎస్ పురం, సిటిజన్ టైమ్స్, మార్చి 11:

రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ ఉత్పత్తులు విక్రయించుకొని మద్దతు ధర పొందాలని మండల వ్యవసాయ అధికారి పి. మధుబాబు తెలిపారు బుధవారం మార్క్ ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో పెద్దగోగులపల్లి రైతు సేవా కేంద్రం లో ఏర్పాటు చేసిన కందులు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారుల చేతుల్లో రైతులు మోసపోవద్దని కందుల కనీస మద్దతు ధర క్వింటాకు రూ. 8000/-, అలాగే శనగలు కనీస మద్దతు ధర రూ. 5875/- రూపాయలుగా ఉందని, రైతులందరూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకుని లబ్ధి పొందాలని రైతులకు తెలిపారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించికోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయవాది పిచ్చయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ షేక్ గౌస్




సి ఎస్ పురం, సిటిజన్ టైమ్స్, మార్చి 11:

కనిగిరి జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో కనిగిరి కోర్టు ప్రభుత్వ సివిల్ న్యాయవాది పాశం పిచ్చయ్యను రాష్ట్ర మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ షేక్ గౌస్ బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పాశం పిచ్చయ్య న్యాయ రంగంలో చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ శాలువా తో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో ప్రజలకు న్యాయం అందేలా కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పాశం పిచ్చయ్య చేస్తున్న కృషి అభి నందనీయమని అన్నారు. సమాజంలో న్యాయం, మానవ హక్కుల పరిర క్షణకు న్యాయవాదుల పాత్ర ఎంతో ముఖ్యమని అని కొనియాడారు ఈ కార్య క్రమంలో గుంతచెన్నంపల్లి గ్రామానికి చెందిన బండి పద్మనాభం పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో అద్భుత దృశ్యం

తాళ్లూరు, సిటిజన్ టైమ్స్, మార్చి 11:

ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం తూర్పుగంగవరంలో అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. తెల్లవారుజామున సూర్యకిరణాలు అయ్యప్ప స్వామిని తాకాయి. కిరణాలు నేరుగా స్వామి ముఖంపై పడి అభిషేకించినట్లు ఉండటంతో భక్తులు ఆసక్తిగా తిలకించారు.





ప్రగ్యా జైస్వాల్ ఎల్లప్పుడూ మంచి సూర్యాస్తమయాన్ని అభినందిస్తూ ఉంటుంది

# దళపతి 'జన నాయగన్' కోసం ఆ ముగ్గురు!



మృణాల్ ఠాకూర్ సొగసైన బ్లాక్ చీర లుక్‌లో స్టన్స్

కోలీవుడ్ స్టార్ హీరో దళపతి కథనాయకుడిగా నటించిన భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ -జన నాయగన్-. ఈ మూవీని ఏ క్షణాన మొదలు పెట్టారో కానీ అడుగడుగున ఇబ్బందులే తలెత్తుతున్నాయి. ఇంత వరుకు ఏ స్టార్ హీరో సినిమాకు రాని ఇబ్బందులు ఈ మూవీకి ఎదురవుతున్న విషయం తెలిసిందే. విజయ్ నటించిన చివరి సినిమా సాఫీగా రిలీజ్ అవుతుందని అభిమానులు, ఇన్నేళ్లు స్టార్ హీరోగా అభిమానుల్ని అలరించిన కథానాయకుడిగా గ్రాండ్‌గా ఫేర్‌వెల్ ఇవ్వాలని మేకర్స్ భారీ స్థాయిలో రిలీజ్ కోసం ప్లాన్ చేసుకోవడం తెలిసిందే.జనవరి 9న పొంగల్ బరిలో భారీగా రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. అయితే సెన్సార్ బృందం అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సర్టిఫికెట్ ఇవ్వడానికి నిరాకరించడంతో సినిమా రిలీజ్ వాయిదాపడి అంతరిని షాక్‌కు గురి చేసింది. మేకర్స్ షాక్ నుంచి తేరుకుని మద్రాస్ హైకోర్టుని ఆశ్రయించడం, కోర్టు సెన్సార్ వారిని మందలించి సర్టిఫికెట్ జారీ చేయాల్సిందేనని తీర్పు చెప్పడంతో అభిమానులు, మేకర్స్ ఊపిరి పీల్చుకున్నారు. ఇక సినిమా రిలీజ్‌కు ఎలాంటి అడ్డంకులు లేవని సంబరాలు చేసుకున్నారు.




ఇక్కడే డామిట్ కథ అడ్డంతిరిగింది. సీబీఎఫ్‌సీ వర్గాలు మద్రాస్ సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుని సవాల్ చేయడంతో మళ్లీ కథ మొదటికొచ్చి -జన నాయగన్- రిలీజ్ ఆగిపోయింది. ఫైనల్‌గా సినిమా చుట్టూ జరుగుతున్న వివాదాన్ని అర్థం చేసుకున్న మేకర్స్ సెన్సార్ వారికి వ్యతిరేకంగా వేసిన పిటీషన్‌ని రిటర్న్ తీసుకుని వారు అడిగిన కట్స్‌కు అంగీకారం తెలుపుతూ ఫైనల్ కట్‌ని రివైజింగ్ కమిటీకి పంపించి గత కొన్ని రోజులుగా ఎదురు చూస్తున్నారు. ఫైనల్‌గా రివైజింగ్ కమిటీ నుంచి మేకర్స్‌కి మెయిల్ వచ్చేసింది.మార్చి 9న మధ్యాహ్నం 2 గంటలకు సినిమాని రివ్యూ చేస్తామని ప్రకటించారు. దీంతో కేవీఎన్ ప్రొడక్షన్ వర్గాల్లో కొత్త ఉత్సాహం మొదలైంది. రివైజింగ్ కమిటీ సినిమా చూసి సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వబోతోంది. మార్చి 9న కానీ, లేదా రెండు మూడు రోజుల్లో సెన్సార్ సర్టిఫికెట్ జారీ చేస్తే సినిమాని ఇదే నెలలో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే దళపతి కోసం ముగ్గురు స్టార్ డైరెక్టర్లు రంగంలోకి దిగినట్టుగా తెలుస్తోంది. విజయ్‌తో భారీ సినిమాలని అందించిన లోకేష్ కనగరాజ్, అట్లీ, నెల్సన్ దిలీప్ కుమార్ ఈ మూవీలోని ఓ కీలక ఘట్టంలో అతిథి పాత్రల్లో కనిపించనున్నారని తెలిసింది.

విజయ్ చివరి సినిమా కావడంతో ఈ ముగ్గురు డైరెక్టర్లు ఇందులో అతిథి క్యారెక్టర్లలో కనిపిస్తారని కోలీవుడ్ వర్గాలు అంటున్నాయి. ఇదిలా ఉంటే తెలుగు సూపర్ హిట్ ఫిల్మ్ -భగవంత్ కేసరి- ఆధారంగా ఈ మూవీని రీమేక్ చేసిన విషయం తెలిసిందే. ఇంత వరకు ఆ విషయాన్ని అధికారికంగా అంగీకరించని మేకర్స్ ఫైనల్‌గా ఈ మూవీ డిటైల్స్‌లలో ఇది -భగవంత్ కేసరి- రీమేక్ అని ప్రకటించడం గమనార్హం.

## కావాలనే గిల్‌ని తప్పించి సూర్యకు కెప్టెన్సీ..
# గంభీర్- అగార్కర్ నిర్ణయం భేష్









ప్లేయర్స్ మంచి ప్రదర్శన చేస్తే మ్యాచ్ లోనైనా టోర్నమెంట్ లోనైనా ఉంటారు. మరి వారిని నడిపించే సారథిగా కూడా అదే స్థాయిలో ఉండాలి. ఆ ఆటగాళ్లను ఎంపిక చేసే సెలక్టరుకి కాస్త పరిజ్ఞానం ఉండాలి. ఈ మూడు అంశాలు కుదిరితే 'కప్ గెలవడం' విజయవంతం అవుతుంది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్,- చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ద్వయానికి కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ జత కలవడంతో టీ20 ప్రపంచ కప్ ని భారత జట్టు కైవసం చేసుకుంది. ఈ మెగా టోర్నీకి ముందు అగార్కర్--- గంభీర్ తీసుకున్న కఠిన నిర్ణయాలతోనే ఇది సాధ్యమైందని చెప్పాలి.

రోహిత్ శర్మ టీ20లకి వీడ్కోలు చెప్పడంతో హార్దిక్ కి సారథ్య బాధ్యతలు ఇస్తారని అందరూ భావించారు. కానీ సూర్యకుమార్ ని గంభీర్-- అగార్కర్ కెప్టెన్ గా ఎంపిక చేశారు. ప్రపంచ కప్ ముందు జరిగిన ద్వైపాక్షిక సిరీస్ లలో శుభ్ మన్ గిల్ ని సూర్యకు డిప్యూటీగా మేనేజ్మెంట్ ఎంపిక చేసింది. భవిష్యత్తులో గిల్ కే సారథ్యం అప్పగిస్తారనే ప్రచారం జోరుగా సాగింది. గిల్ వరుసగా విఫలం కావడంతో.. సూర్య కివీస్ తో జరిగిన సిరీస్ లో మాత్రమే కాస్త ఫర్వాలేదనిపించడంతో.. అతడిపై నమ్మకం ఉంచిన అగార్కర్---గంభీర్ కెప్టెన్ గా కొనసాగించారు. దీంతో సూర్య దూకుడుగా ఆడగలడని భావించిన బీసీసీఐ సెలక్షన్ కమిటీ.. గిల్ పై వేటు వేసింది. తమకు ఆడే విధానమే ముఖ్యం.. ఫామ్ తాత్కాలికమని ఇతర సభ్యులకూ హెచ్చరిక పంపినట్లు అయింది. దాదాపు 2 ఏళ్లు జాతీయ జట్టుకు దూరమైన ఇషాన్ దేశవాళీలో అదరగొట్టడంతో.. జాతీయ జట్టులో అతడికి మళ్లీ ఛాన్స్ కల్పించడం.. ఈ ప్రపంచకప్ లోనూ దూకుడుగా ఆడిన విషయం అందరికి తెలిసిందే. అందుకే, ఈ కప్ గెలిచిన అనంతరం రాహుల్ ద్రవిడ్, వీవీఎస్ లక్ష్మన్, అజిత అగార్కర్ కి ఈ ట్రోఫీని అంకితం చేస్తున్నట్లు గౌతమ్ గంభీర్ వెల్లడించాడు. చీఫ్ సెలక్టర్ గా అజిత్ అగార్కర్ పదవీ కాలం ఈ ఏడాది జూన్ తో ముగుస్తుంది. ఇప్పటికే అతడి పదవీకాలాన్ని బీసీసీఐ పొడిగించింది. కానీ 2027లో వన్డే ప్రపంచ కప్, వరల్డ్ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్, 2028లో ఒలింపిక్స్ పాటు అదే ఏడాది టీ20 ప్రపంచ కప్ ఉండటంతో.. అజిత్ పదవి కాలాన్ని మరికొంతకాలం పొడిగిస్తారనే ప్రచారం జరుగుతుంది. అలాగే గంభీర్ పదవీకాలం కూడా వచ్చే ఏడాది వన్డే వరల్డ్ కప్ వరకు మాత్రమే ఉంది. వీరిద్దరిని మరికొంతకాలం ఉపయోగించుకుంటే మరిన్ని టైటిళ్లను టీమిండియా కైవసం చేసుకుంటుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సూర్య కుమార్ తన లక్ష్యాలేంటో క్లియర్ గా చెప్పేశాడు. ప్లేయర్ గా, కోచ్ గా ఇప్పటికే టీ20 ప్రపంచ కప్ ను గెలిచిన గంభీర్.. వన్డే ప్రపంచ కప్ నూ సాధిస్తే మరో అరుదైన రికార్డును తన ఖాతాలో పడటం ఖాయం. మరే ఇతర ప్రధాన కోచ్ కూడా ఇలాంటి చరిత్రను నమోదు చేయలేదు. ధోనీ నాయకత్వంలో గెలిచిన 2011 వన్డే వరల్డ్ కప్ జట్టులోనూ గంభీర్ సభ్యుడే ఉన్నాడు.

# టీమిండియా నెక్స్ట్ టీ20 కెప్టెన్‌గా సంజు శాంసన్..









టీ20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత భారత జట్టు సంబరాల్లో మునిగిపోయింది. ఇప్పటి వరకు మూడు సార్లు టీ20 ప్రపంచ కప్ కైవసం చేసుకున్న తొలి జట్టుగా ఇండియ నిలవగా.. సొంతగడ్డపై ట్రోఫీ నెగ్గిన మొదటి జట్టుగా రికార్డు నెలకొల్పింది. 2024 ప్రపంచకప్ ట్రోఫీ కైవసం చేసుకున్న తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లాంటి స్టార్లు రిటైర్‌మెంట్ ఇవ్వగా,, యువ జట్టు ఎలా ఆడుతుందోనని అనుమానాలు వ్యక్తం అయ్యాయి. కానీ అవన్నీ ఫటాపంచల్ చేస్తూ 2026 విశ్వవిజేతగా అవతరించింది. రోహిత్ శర్మ నుంచి టీ20 పగ్గాలు తీసుకున్న సూర్యకుమార్ యాదవ్ ఇప్పటి వరకు ఒక్క సిరీస్ కూడా ఓడిపోని సారథిగా నిలిచాడు. ఆసియా కప్, టీ20 ప్రపంచకప్ గెలిపించిన కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. కాగా భారత జట్టు భవిష్యత్ కెప్టెన్ గురించి ఇప్పటి నుంచి సోషల్ మీడియాలో తెగ చర్చలు స్టార్ట్ అయ్యాయి. ప్రస్తుతం సూర్యకి 35 ఏళ్లు కాగా.. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్, వచ్చే వరల్డ్ కప్ (2028) నాటికి అతడికి 37 ఏళ్లు వస్తాయి. కాబట్టి, టీమ్‌లో ఉన్నప్పటికీ.. కెప్టెన్‌గా మాత్రం కొనసాగుతాడా లేదా అనేది డౌటే.

ప్రస్తుతం ఉన్న జట్టులో కెప్టెన్సీ రేసులో చాలామంది ఆటగాళ్ల పేర్లు వినిపిస్తున్నాయి. మొదటి వరుసలో మాత్రం సంజూ శాంసన్ పేరు ఉంది. వరల్డ్ కప్ లో చివరి మూడు మ్యాచ్ లలో చేసిన?అద్భుత ప్రదర్శన చేసి భారత్ విశ్వవిజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ టీమ్‌కు కెప్టెన్‌గా పని చేసిన అనుభవం అతడికి ఉంది. జట్టులోని సీనియర్ ప్లేయర్ కావడంతో సూర్యకు సరైన వారసుడిగా సంజూనే అని పలువురు మాజీలు విశ్లేషిస్తున్నారు. కొత్త కెప్టెన్సీపై టీమిండియా మాజీ క్రికెటర్ మొహమ్మద్ కైఫ్ మాట్లాడుతూ.. టీ20 జట్టు సారథిగా సంజూ శాంసన్ మంచి ఎంపిక అన్నారు. సంజూకు కెప్టెన్ ఉండాల్సిన అన్ని లక్షణాలు ఉన్నాయి.. క్లిష్ట సమయాల్లో కూడా ఎలాంటి టెన్షన్ లేకుండా నిర్ణయాలు తీసుకునే సత్తా అతడికి ఉందన్నారు. సూర్యకుమార్ తరువాత కొత్త కెప్టెన్ ఎవరు అని ఇప్పుడే చెప్పడం చాలా కష్టం.. సంజూ మాత్రం ముందు వరుసలో ఉంటాడని పేర్కొన్నాడు. కెప్టెన్ ప్రపంచాన్ని చూసిన వ్యక్తి అయి ఉండాలని.. బౌలింగ్‌లో మార్పులు.. సరైన ఆటగాళ్లను తుది జట్టులో ఆడించడం.. ఫామ్‌లో లేని వాళ్లకు సపోర్టు చేయడం ఆటలో భాగమని కెప్టెన్‌గా తెలిసిన వ్యక్తి ఉండాలన్నాడు. శాంసన్ కచ్చితంగా కెప్టెన్సీ రేసులో ఉంటాడని నేను భావిస్తున్నాను అని కైఫ్ పేర్కొన్నారు. సూర్యకుమార్ రిటైర్‌మెంట్ ప్రకటిస్తే.. ఆ స్థానాన్ని భర్తీ చేయగలడు వ్యక్తి సంజునే.. ఐపీఎల్‌లో చాలా మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. రాజస్థాన్ రాయల్స్‌ను 2022 ఫైనల్‌కు తీసుకెళ్లాడు. అతడి వయస్సు కేవలం 31 ఏళ్లు మాత్రమే.. కాబట్టి, టీమిండియా తదుపరి కెప్టెన్ కావొచ్చని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం జట్టులో ఉన్న వారిలో హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ బాధ్యతలు ఇచ్చి.. తీసేశారు. వైస్ కెప్టెన్‌గా ఉన్న అక్షర్ పటేల్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే ఛాన్స్ లు చాలా తక్కువగా ఉన్నాయి. మిగిలిన వారందరితో పోల్చితే, సంజూనే ది బెస్ట్ ఆప్షన్‌గా కనిపిస్తున్నాడని ఇతర మాజీ ఆటగాళ్లు వెల్లడిస్తున్నారు.

## చెన్నైలోకి సంజు శాంసన్ ఎంట్రీ.. ధోనీ ఆడటంపై అనుమానాలు.. సీఈవో ఏమన్నారంటే!









ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) 2026 19వ సీజన్ మార్చి 28వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఈ క్యాష్ రిచ్ లీగ్ కోసం ఇప్పటికే అన్ని ఫ్రాంచైజీలు తమ ప్రాక్టీస్ క్యాంపులను ప్రారంభించాయి. దీంతో గత సీజన్ లో పేలవ ప్రదర్శనతో టోర్నీని ముగించిన చెన్నై సూపర్ కింగ్స్ ఈసారి జట్టులో భారీ మార్పులు చేసింది. దీంతో టీమ్ లోకి కొత్తగా సంజు శాంసన్ తో పాటు యువ ఆటగాళ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది. అయితే జట్టులోకి సంజు ఎంట్రీ ఇవ్వడంతో.. వయసు కారణంగా ఎంఎస్ ధోనీ అన్ని మ్యాచ్‌లలో ఆడగలరా అన్న సందేహాలు అభిమానుల్లో నెలకొన్నాయి.. ఆయన బెంచ్ కే పరిమితం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతుంది. మహేంద్ర సింగ్ ధోనీ ఆడటంపై చెన్నై సూపర్ కింగ్స్ సీఈఓ కాశీ విశ్వనాథన్ మాట్లాడుతూ.. ఐపీఎల్ 2026 సీజన్‌లో దాదాపు అన్ని మ్యాచ్‌లలో ధోనీ ఆడే అవకాశం ఉందని తెలిపారు. ఆయన జట్టులో ఏ పొజిషన్ లో ఆడతారన్నది టీమ్ మేనేజ్‌మెంట్ తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉందన్నారు. జట్టు కోచింగ్ సిబ్బంది నిర్ణయం మేరకు ఆయన బ్యాట్స్‌మన్‌గా ఆడతారా, వికెట్ కీపర్-బ్యాటర్‌గా ఆడతారా లేదా ఇంపాక్ట్ ప్లేయర్‌గా వస్తారా అన్నది త్వరలోనే నిర్ణయిస్తామని వెల్లడించారు.

**చెన్నైలోనే సీఎస్కే హోమ్ మ్యాచ్‌లు:** ఈ ఏడాది జరగనున్న ఐపీఎల్ షెడ్యూల్ త్వరలో ప్రకటించే అవకాశం ఉందని సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ తెలిపారు. దేశంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతో షెడ్యూల్ ప్రకటన కొంత ఆలస్యమైంది. మా హోమ్ మ్యాచ్‌లు అన్నీ తమిళనాడులోనే జరుగుతాయి.. షెడ్యూల్‌ను దీజజ× ప్రకటించేందుకు మేము వేచి చూస్తున్నామని చెప్పారు. ఇక టీమిండియా వరుసగా రెండోసారి టీ20 వరల్డ్ కప్ గెలవడం పట్ల కూడా ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా సీఎస్కే ఆటగాళ్లు సంజు శాంసన్, శివమ్ దూబే టోర్నీలో అద్భుతమైన ప్రదర్శన చేశారని పేర్కొన్నారు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ప్రాక్టీస్ క్యాంప్ సజావుగా సాగుతుంది. ఇప్పటి వరకు ఎలాంటి సమస్యలు లేవని కాశీ విశ్వనాథన్ వెల్లడించారు.

Printed, published,and owned by kancherla Sandeep kumar. Published at Door. No. 19-57, Deendayalpuram, mudasarlova, Visakhapatanam, Andrapradesh 530040.
Printed at Sri Sai Ganga printer's and publications flat no. 504,Bharat towers, 5th lane, Dwarakanagar, Visakhapatanam,Andrapradesh 530016.
Editor. Kancherla Sandeep Kumar. RNI No. APTEL /2009/28868.PHONE No. 9966447776